RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 213 పేజీలు - 08 సోమవారం 29 జూన్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## ఎస్ఎల్ బీసీ - డిండి ప్రాజెక్టులను
# పూర్తి చేస్తాం

### - మూసీ ప్రక్షాళనే నా జీవిత లక్ష్యం

- నల్లగొండలో 'ప్రజా పాలన- ప్రగతి పాలన' సభలో సీఎం రేవంత్ రెడ్డి
- ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సిద్ధం..బీఆర్ఎస్, బీజేపీకి బహిరంగ సవాల్
- రూ.1,306 కోట్లతో హ్యామ్ రోడ్ల పనులకు శంకుస్థాపన
- కనగల్ మండలంలో పైలాన్ ఆవిష్కరణ



**తొలి అక్షరం/నల్లగొండ, జూన్ 28:** 'నల్లగొండ జిల్లాకు సాగు నీరందించే ఎస్ఎల్బీసీ–డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. మూసీ ప్రక్షాళనే నా జీవిత లక్ష్యం. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తున్నాం' అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కనగల్‌లో రూ.1,306 కోట్ల వ్యయంతో హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) విధానంలో చేపట్టనున్న ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ సమీపంలో మిగతా2లో...

## ప్రజల సహకారం
## దేశ ఐక్యతకు నిదర్శనం

- బంగారం కొనుగోళ్లు తగ్గించినందుకు ధన్యవాదాలు
- పశ్చిమాసియా సంక్షోభాన్ని కలిగికట్టుగా ఎదుర్కొంటున్నాం
- భద్రత స్వయం సమృద్ధి దిశగా భారత్:'మన్ కీ బాత్'లో ప్రధాని మోడీ వ్యాఖ్యలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 28:** పశ్చిమాసియా సంక్షభంతో ఎదురైన ఉద్రిక్త పరిస్థితుల సమయంలో తాను చేసిన పలు సూచనలకు ప్రజల నుంచి మంచి స్పందన దక్కిందని ప్రధాని మోడీ అన్నారు. ఒక ఏడాది పాటు బంగారం కొనుగోళ్లను, విదేశీ ప్రయాణాలు తగ్గించుకోవాలని తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఆచరణలో పెట్టిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ప్రసారమైన 135వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే భారత్ సాధించిన పలు కీలక విజయాలను కూడా ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని కలిసికట్టుగా ఎదుర్కొంటున్నట్టు ప్రధాని మోడీ తెలిపారు. ఉద్రిక్త పరిస్థితుల సమయంలో తాను చేసిన పలు సూచనలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని చెప్పారు. తన పిలుపులకు కేవలం మద్దతు ఇవ్వడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను ప్రజలను బంగారం కొనుగోళు తగ్గించాలని, ఇంధన మిగతా2లో...

## హెలికాప్టర్ కూలి 14 మంది దుర్మరణం



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 28:** సౌదీ అరేబియాలో ఆదివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. దేశంలోని ప్రముఖ తీరప్రాంత పారిశ్రామిక నగరం 'రాస్ తానూరా' సమీపంలో జరిగిన ఘోర హెలికాప్టర్ ప్రమాదంలో 14 మంది దుర్మరణం పాలయ్యారు. ప్రమాదానికి గురైన సదరు మిగతా2లో...

# తెలంగాణలోనూ వస్తాం

- పార్టీ కార్యాలయాలు.. భవిష్యత్ తరాల కేంద్రాలు: బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్
- శంషాబాద్‌లో బీజేపీ జిల్లా రూరల్ కార్యాలయం ప్రారంభం
- మరో ఎనిమిది జిల్లాల్లో వర్చువల్‌గా ప్రారంభం



**తొలి అక్షరం/శంషాబాద్, జూన్ 28:** పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చిన పద్ధతిలోనే తెలంగాణలో కూడా వస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో నిర్మించిన రంగారెడ్డి జిల్లా రూరల్ బీజేపీ కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. దీంతోపాటు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, సిద్దిపేట్, మెదక్, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో పార్టీ జిల్లా కార్యాలయాలను శంషాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాలూ బీజేపీ మయం అయ్యాయని తెలిపారు. పార్టీ కార్యాలయాలు అంటే ఇటుక గోడలు కాదని, అది పార్టీకి ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉండి అభివృద్ధిలో కీలకంగా మారాలని సూచించారు. పార్టీ కార్యాలయాలు అంటే భవిష్యత్ తరాల కేంద్రాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అధికారంలోకి మిగతా2లో...



## పీవీ అడుగుజాడల్లో నడుస్తాం: కల్వకుంట్ల కవిత

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 28:** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అడుగుజాడల్లో నడుస్తామని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత తెలిపారు. పీవీ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పీవీ చిత్ర పటానికి కవిత పూలమాలలేసి మిగతా2లో...

## పోలియో రహిత తెలంగాణే లక్ష్యం

- చిన్నారులకు పోలియో చుక్కలు తప్పక వేయించాలి
- హైదరాబాద్ బోరబండలోని పీహెచ్‌సీలో పల్స్ పోలియో ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైద్యారోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 28:** పోలియో రహిత సమాజమే మన ముందున్న లక్ష్యం అని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అన్నారు. ఆదివారం రాష్ట్రస్థాయి పల్స్ పోలియో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని హైదరాబాద్ బోరబండలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ నవీన్ యాదవ్‌తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మిగతా2లో...

## రాష్ట్రంలో విస్తారంగా వర్షం

- ఆదివారం 450 ప్రాంతాల్లో కురిసిన వాన
- నిజామాబాద్, జగిత్యాల, ఖమ్మం, ములుగు, జనగామ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం
- వచ్చే మూడ్రోజులు పలు జిల్లాలకు భారీ వర్ష సూచన




## బీజేపీ, కాంగ్రెస్ రెండూ మూసీకి ఉరి

- మోడీ భయంతోనే నేవీ రాడర్‌కు రాష్ట్రం
- 2900 ఎకరాల భూమి అప్పగింత
- 12 లక్షల చెట్లు నరికివేత
- 2028లో మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి
- వికారాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్







## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

- సోనమ్ వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభం
- జంతర్ మంతర్ వద్ద నీటి, పారిశుధ్య సౌకర్యాలను నిలిపివేసిన ఢిల్లీ పోలీసులు
- ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ లలో రైతు నాయకుల గృహ నిర్బంధం
- తొమ్మిదో రోజుకు చేరిన సీజేపీ ఆందోళన

# ఎస్ఎల్ బీసీ – డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నల్లగొండ--దేవరకొండ ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన హ్యామ్ రోడ్డు ప్రాజెక్టు పైలాన్‌ను సీఎం ఆవిష్కరించారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6092.37 కిలోమీటర్ల మేర 441 రహదారుల విస్తరణ అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం నల్లగొండ పట్టణంలో మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. తర్వాత నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన 'ప్రజాపాలన--ప్రగతిపాలన' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. మూసీ నది ప్రక్షాళనను తన జీవిత లక్ష్యంగా తీసుకొని అమలు చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ భవిష్యత్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణంలో ప్రభుత్వం వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో నల్లగొండ జిల్లా త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. తొలి ఉద్యమంలో మంత్రి పదవిని త్యజించిన కొండా లక్ష్మణ్ బాపూజీ, మలి ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసి ఆమరణ నిరాహార దీక్ష చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి సేవలను కొనియాడారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య, యాదయ్య తదితర అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.**ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సిద్ధం** కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎప్పుడైనా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమని సీఎం ప్రకటించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలన, బీజేపీ కేంద్ర పాలన, కాంగ్రెస్ రెండున్నరేండ్ల పాలన, ఎన్నికల హామీల అమలుపై బహిరంగ చర్చకు రావాలని బీఆర్ఎస్, బీజేపీకి సవాల్ విసిరారు. గత ప్రభుత్వాలు ఇవ్వని లక్షలాది కొత్త రేషన్ కార్డులను తమ ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. సంవత్సరానికి రూ.16 వేల కోట్ల వ్యయంతో 3.28 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టామని, ఒక్కో లబ్దిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలు పేద కుటుంబాలకు మేలు చేస్తున్నాయని అన్నారు. ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. రూ.69 వేల కోట్ల అప్పుతో ఉన్న రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల్లోకి నెట్టారన్నారు. కట్టిన మూడు సంవత్సరాల్లోనే కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతినడం గత ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఉద్యమ త్యాగాల పేరుతో కుటుంబ పాలనకు శ్రీకారం చుట్టి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు, అందుకే ప్రజలు వారిని తిరస్కరించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు.**రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు** రైతు రుణమాఫీ, రైతు భరోసా, పెట్టుబడి సాయం, బోనస్, వరి కొనుగోళ్లతో రైతులకు అండగా నిలిచామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 30 నెలల్లో రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశామని చెప్పారు. దేశంలో అత్యధిక వరి ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలవగా, అందులో నల్లగొండ జిల్లా మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్యతో పాటు బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ గురుకులాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా మెరుగైన వైద్య సేవలందిస్తున్నామని అన్నారు. **మూసీ ప్రక్షాళనే తమ జీవిత లక్ష్యం** మూసీ కాలుష్యంతో నల్లగొండ జిల్లా ప్రజలు బాధపడుతున్నారని, అందుకే దాన్ని శుద్ధి చేసేందుకే తమ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలకు మేలు చేసే ఇలాంటి పథకాలను అడ్డుకోవడం కొన్ని పార్టీలకు అలవాటుగా మారిందని, ఎవరు అడ్డు వచ్చినా మూసీ ప్రక్ష?ళన ఆగదని స్పష్టంచేశారు. ఎస్సీ ఉపవర్గాల వర్గీకరణ, కులగణన వంటి చారిత్రక నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. బలహీన వర్గాలకు న్యాయం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.కాగా, ముఖ్యమంత్రి పర్యటనలో అధికారుల నిర్లక్ష్యం వల్ల కనగల్లు మండల మహిళా సర్పంచులకు ఎంట్రీ పాసులు మంజూరు కాక నిరాశతో వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అజ్మీరా లక్ష్మణ్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్లగొండ మేయర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్ రెడ్డి, బాలు నాయక్, ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, కోటిరెడ్డి, మదర్‌డెయిరీ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్ రెండూ మూసీకి ఉరి

**తొలి అక్షరం/వికారాబాద్, జూన్ 28:**బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలూ కలిసి మూసీకి ఉరేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మోడీ భయంతోనే నేవీ రాడర్‌కు రాష్ట్ర ప్రభుత్వం 2900 ఎకరాల భూమి అప్పగించిందని తెలిపారు. దీని కోసం 12లక్షల చెట్లు నరికివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని గౌలి కార్ ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ జిల్లా అధ్యక్ష?్డు డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం, సర్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కేటీఆర్, మెతుకు ఆనంద్ ఎన్నెపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ అప్పులు చేశాడని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదేపదే చెప్పడం సరైంది కాదన్నారు. అప్పులు చేసిన కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేండ్లలో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆరోపించారు.

కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు నేవీ రాడర్‌కు భూములు అడిగితే ఇవ్వలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే బీజేపీతో కుమ్మక్కై దామగుండంలో నేవీ రాడర్‌కు భూములిచ్చిందని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గ పరిధిలో పదివేల ఎకరాలకు నీళ్లు అందించే పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు. తాము 90శాతం పనులు పూర్తి చేశామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ ప్రాజెక్టును పక్కన పెట్టిందని అన్నారు. కేసులకు కార్యకర్తలు, నాయకులు భయపడవద్దని తెలిపారు.

2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. వికారాబాద్ నియోజకవర్గంలో 284 పోలింగ్ బూత్‌ల్లో పది మందితో 2,840 కమిటీలు వేసుకోవడం మంచి పరిణామమన్నారు. వికారాబాద్ వెళ్తున్న క్రమంలో మొయినాబాద్‌లోని తెలంగాణ అమరవీరుడు యాదిరె డ్డి కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. యాదిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిం చారు. ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చా రు. మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గట్టు రామచంద్రరావు, పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, డి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 28:** వైద్య ప్రవేశ పరీక్ష నీట్‌తో సహా పరీక్షా విధానంలో జరిగిన అవకతవకల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన జంతర్‌మం తర్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష?ను ప్రారంభించారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) జూన్ 20 నుంచి ఆందోళన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ ఆందోళన ఆదివారం నాటికి తొమ్మిదో రోజుకు చేరుకుంది. తొలుత వాంగ్‌చుక్, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, సీజేపీ ప్రతినిధులు రాజ్‌ఘాట్‌ను సందర్శించి మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. అనంతరం జంతర్ మంతర్ వద్దకు చేరుకుని రెండు నిమిషాల మౌనం పాటించిన అనంతరం సోనమ్ వాంగ్‌చుక్ దీక్షను ప్రారంభించారు. ఆయన దీక్ష?కు మద్దతుగావందలాది మంది యువకులు, విద్యార్థులు జంతర్ మంతర్ వద్దకు చేరుకున్నారు. పలువురు రైతు నాయకులు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. అనంతరం సీజేపీ వ్యవస్థాపకులు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ నిరాహార దీక్ష చేపట్టిన సోనమ్ వాంగ్‌చుక్ కు మద్దతు తెలిపేందుకు వస్తున్న ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్‌లకు చెందిన పలువురు రైతు నాయకులను జంతర్ మంతర్ చేరుకోకుండా నిరోధించేందుకు గృహ నిర్బంధంలో ఉంచుతున్నారని ఆరోపించారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వివాదం మరువకముందే తాజాగా టెట్ పరీక్ష? పేపర్ లీక్ కారణంగా మహారాష్ట్ర టెట్ పరీక్షను రద్దు చేశారని, ఈ అవకతవకలపై జవాబుదారీతనం కోసం జరుగుతున్న నిరసనలో పాల్గొని మద్దతు తెలపాలని రైతులకు, విద్యార్థులకు, సంఘాలకు దీప్కే విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య కేవలం ఒక పరీక్షకు మాత్రమే పరిమితం కాదని, విద్యా వ్యవస్థలో పారదర్శకత, విశ్వాసంపై ఉన్న విస్తృత ఆందోళనలను ఇది ప్రతిబింబిస్తోందని తెలిపారు. దేశ పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల విశ్వాసంపై తమకున్న తీవ్ర ఆందోళనలను తెలియజేయడమే తమ నిరసన లక్ష్యమని స్పష్టం చేశారు. సోనమ్ వాంగ్‌చుక్ తన నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన కొద్దిసేపటికే జంతర్ మంతర్ వద్ద ఢిల్లీ పోలీసులు నీటి, పారిశుధ్య సౌకర్యాలను నిలిపివేశారని అభిజీత్ ఆరోపించారు. ఈ విషయంపై ?అధికారులకు పదేపదే విజ్ఞప్తి చేసినా నిరసన ప్రదేశంలో ప్రాథమిక సౌకర్యాలను నిలిపివేశారని ఆయన పేర్కొన్నారు.

# సుప్రీం కొలీజియంలో హైదరాబాదీ సీనియర్ న్యాయమూర్తి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 28:** సుప్రీంకోర్టు కొలీజియంలో న్యాయమూర్తి పిఎస్ నరసింహ సభ్యులు కానున్నారు. ఆదివారం జస్టిస్ జెకె మహేశ్వరి రిటైర్మెంట్‌తో కొలీజియంలో సభ్యులుగా సుప్రీంకోర్టులో ఐదవ సీనియర్ న్యాయమూర్తి నరసింహకు అవకాశం దక్కింది. ఈ బాధ్యతల్లో ఆయన 2028 మే 2వ తేదీ వరకూ ఉంటారని సుప్రీంకోర్టు అధికారిక కార్యాలయ వర్గాలు ఆదివారం తమ ప్రకటనలో తెలిపాయి.ఇప్పటి మార్పుల తరువాత కొలీజియంలో ఇకపై ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఎంఎం సుంద్రేష్‌తో పాటు జస్టిస్ పిఎస్ నరసింహ కూడా తాజాగా చేరుతారు. కొలీజియంలో సభ్యుడు అయ్యే న్యాయమూర్తి నరసింహ 1963 మే మూడున హైదరాబాద్‌లో జన్మించారు. విద్యాభ్యాసం ఎక్కువగా హైదరాబాద్‌లోనే సాగింది, నిజాం కాలేజీ విద్యార్థి అయిన నరసింహ ఢిల్లీ యూనివర్శిటీలో 1988లో క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు.



# ప్రజల సహకారం దేశ ఐక్యతకు నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

వినియోగాన్ని నియంత్రించాలని చేసిన విజ్ఞప్తులకు దేశ ప్రజలు సానుకూలంగా స్పందించారని చెప్పారు. కార్‌పూలింగ్, ఇంధన పొదుపు, విదేశీ ప్రయాణాల తగ్గింపు వంటి చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థకు, పర్యావరణానికి మేలు చేస్తున్నాయన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఇచ్చిన సూచనలకు ప్రజలు సహకరించడం దేశ ఐక్యతకు నిదర్శనమని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే దేశం ఇలాంటి సంక్షోభ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనగలదని ప్రధాని మోడీ అన్నారు. దేశ భద్రత స్వయం సమృద్ధి దిశగా భారత్ వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు.2026 తొలి ఆరు నెలలు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో... ఈ కాలంలో భారత్ అనేక రంగాల్లో గొప్ప విజయాలు సాధించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా రక్షణ రంగంలో వచ్చిన పురోగతి దేశ ప్రజలందరికీ గర్వకారణమని ఆయన వివరించారు. స్వదేశీ ఉత్పత్తులు, ఆధునిక సాంకేతికత, బలమైన రక్షణ వ్యవస్థలతో భారత్ త్వరితగతిన ఆత్మనిర్భరత వైపు దూసుకుపోతోందని స్పష్టం చేశారు. ఇక ఇటీవల జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా 2,500కు పైగా ప్రదేశాల్లో వివిధ యోగా కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. నలంద విశ్వవిద్యాలయం చేపడుతున్న వినూత్న కార్యక్రమాలను ప్రధాని ప్రశంసించారు.

# హెలికాప్టర్ కూలి 14 మంది దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

హెలికాప్టర్.. ప్రపంచంలోనే అతిపెద్ద సౌదీ చమురు దిగ్గజ సంస్థ అయిన 'సౌదీ అరామ్కో' కు చెందినదిగా అధికారిక వర్గాలు ధృవీకరించాయి. ప్రమాద సమాచారం అందిన వెంటనే అధికారులు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు ప్రమాదం జరిగినట్టు అధికారులు అంచనా వేశారు. అయితే ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# తెలంగాణలోనూ వస్తాం

(మొదటి పేజీ తరువాయి)

రావడానికి పార్టీ కార్యకర్తలు, శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విశ్రాంతి విరామం లేకుండా రానున్న రోజుల్లో భోగాలను పక్కనపెట్టి త్యాగాలు చేసి పార్టీని అధికారంలో తీసుకురావడానికి రాష్ట్ర కమిటీ కృషి చేయాలని తెలిపారు. అంతకుముందు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, రంగారెడ్డి జిల్లా రూరల్ పార్టీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ గౌడ్, బొక్క నరసింహారెడ్డి, చింతల నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పీవీ అడుగుజాడల్లో నడుస్తాం: కల్వకుంట్ల కవిత

(మొదటి పేజీ తరువాయి)

నివాళులర్పించారు. తెలంగాణ నుంచి ప్రధానిగా ఎన్నికైన పీవీ ఇక్కడి ప్రజల స్వాభిమానాన్ని ఢిల్లీలో చాటారని కవిత ఈ సందర్భంగా కొనియాడారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఇవ్వాల్సిన ప్రాధాన్యతను, గౌరవాన్ని ఏనాడూ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన అభిమానులుగా కాంగ్రెస్ పార్టీని ఎన్నటికీ తాము క్షమించబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పోలియో రహిత తెలంగాణే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా 41లక్షల మంది చిన్నారులకు 22వేలకు పైగా పోలింగ్ కేంద్రాలు, 900 ట్రాన్సిట్ పాయింట్‌లలో పోలియో చుక్కలు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ పోలియో కార్యక్రమంలో 52 లక్షలకు పైగా వ్యాక్సిన్లు సిద్ధంగా ఉంచినట్టు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 5 లక్షలకు పైగా ఉన్న చిన్నారుల కోసం 2,800 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోలియో లేదనే భావన మనలో ఉండకూడదనీ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాదీ నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. పోలియో వల్ల కలిగే నష్టాలు, అలాగే అంగ వైకల్యంపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఇంటింటి సర్వేలో వైద్య సిబ్బంది మూడు రోజులు పర్యటించి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పద్మజ, చైల్డ్ హెల్త్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ విజయ నిర్మల, హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శ్రీధర్, డిప్యూటీ డీఎంఅం డ్హెచ్ఓ డాక్టర్ సాయిబాబా, డాక్టర్ సంధ్య పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విస్తారంగా వర్షం



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 28:** రాష్ట్రంలో ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు 450 రెయిన్‌గేజ్ సెంటర్ల పరిధిలో వర్షపాతం నమోదైంది. ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వాన పడింది. నిజామాబాద్, జగిత్యాల, ఖమ్మం, ములుగు, జనగామ జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షం కురిసింది. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతలలో అత్యధికంగా 8 సెంటీమీటర్ల భారీ వర్షం నమోదైంది. సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, నిర్మల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో, మంగళవారం ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, బుధవారం నాడు మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం పడే సూచనలున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వాన పడే అవకాశముంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే సూచనలున్నాయి. టీజీడీపీఎస్ నివేదిక ప్రకారం అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలు రావినూతల(ఖమ్మం) 8 సెంటీమీటర్లు, జానకంపేట(నిజామాబాద్) 7.8 సెంటీమీటర్లు, మాల్యాల్(జగిత్యాల) 7.78 సెంటీమీటర్లు, తాటికొండ(జనగాం) 7.6 సెంటీమీటర్లు, మోస్ర(నిజామాబాద్) 7.45 సెంటీమీటర్లు, సిరికొండ(నిజామాబాద్) 7.43 సెంటీమీటర్లు, తూంపల్లి(నిజామాబాద్) 7.33 సెంటీమీటర్లు

# ఆర్థిక సంస్కరణల పితామహుడికి ఘన నివాళి

**పి.వి. ఘాట్ వద్ద వైభవంగా నరసింహారావు 105వ జయంతి వేడుకలు**

**హాజరైన కుమారుడు పివి ప్రభాకర్ రావు, ప్రముఖులు, అభిమానులు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పస్తం సైదులు) జూన్ 28:** భారతదేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన మహానాయకుడు, 'భారతరత్న' పి.వి. నరసింహారావు 105వ జయంతి వేడుకలు ఆదివారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. నెక్లెస్ రోడ్డులోని పి.వి. ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన ఈ స్మారక కార్యక్రమంలో పి.వి. కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు పుష్పాంజలి ఘటించారు. పి.వి. గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్, పి.వి. నరసింహారావు కుమారుడు పి.వి. ప్రభాకర్ రావు ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథిగా హాజరై తన తండ్రి సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టివైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా. జితేందర్ రావు తనుగుల, ఎం. హరి బాబు తదితరులు ఆయనతో కలిసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పి.వి. ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. పి.వి. నరసింహారావు మరణించి ఎన్నో ఏళ్లు గడిచినా ప్రజల హృదయాల్లో ఆయనపై ఉన్న ఆదరణ, గౌరవం ఏమాత్రం తగ్గలేదని హర్షం వ్యక్తం చేశారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించి, సంస్కరణలతో నూతన దిశానిర్దేశం చేసిన ఘనత ఆయనదే. నిజాయితీ, నిస్వార్థ ప్రజాసేవ, దూరదృష్టి వంటి పి.వి. విలువలు భావితరాలకు ఆదర్శం. యువత ఆయన అడుగుజాడల్లో నడవాలి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు పి.వి. నరసింహారావు దేశానికి చేసిన బహుముఖ సేవలను కొనియాడారు. కేవలం ఆర్థిక రంగంలోనే కాకుండా.. విద్యా, విదేశాంగ, పరిపాలనా రంగాల్లో ఆయన తీసుకొచ్చిన మార్పులు ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేశాయని స్పష్టం చేశారు. పి.వి. ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా అభిమానులు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు సంకల్పించారు.

# గుజ్జ గ్రామానికి తాగునీటి ఊరట

**● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**



**తొలి అక్షరం/చౌటుప్పల్, జూన్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని గుజ్జ గ్రామ ప్రజల తాగునీటి సమస్యకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో పరిష్కారం లభించింది. గ్రామంలోని మంచినీటి బోరుకు నూతన మోటార్ ఏర్పాటు చేసి, పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలకు తాగునీరు అందుబాటులోకి వచ్చిందని గ్రామ సర్పంచ్ ఎర్ర కవితా సైదులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్ర కవితా సైదులు మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ముందుంటారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క యూరియా బస్తాపై రైతు ఆశలు.. ఎరువుల కొరతతో అన్నదాత ఆవేదన

**● ఢిల్లీ మాధవరెడ్డి బి ఆర్ టి యు యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జ్**



**తొలి అక్షరం/చౌటుప్పల్ జూన్ 28:** వ్యవసాయ పనులు ఊపందుకున్న ఈ కీలక సమయంలో రైతులకు అవసరమైన యూరియా ఎరువులు అందుబాటులో లేకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఒక్క యూరియా బస్తా కోసం రైతులు గంటల తరబడి క్యూల్లో నిలబడాల్సిన పరిస్థితి నెలకొనడం దురదృష్టకరం. అన్నం పెట్టే రైతన్నకు ఒక్క యూరియా బస్తా కూడా సకాలంలో అందకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎరువుల కోసం రోజుల తరబడి నిరీక్షించినా నిరాశే ఎదురవుతోందని, దీంతో సాగు పనులు ఆలస్యం అవుతున్నాయని వారు చెబుతున్నారు. పొలాల్లో పంట పండించాల్సిన సమయంలో రైతులు ఎరువుల కోసం దుకాణాల ముందు క్యూల్లో నిలబడడం బాధాకరమని, రైతు కష్టాన్ని గుర్తించి ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. రైతు సమస్యలను పరిష్కరించాలి... రైతన్నకు గౌరవం ఇవ్వాలి. వెంటనే అన్ని ఎరువుల కేంద్రాల్లో యూరియా నిల్వలను పెంచి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు. రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది అని గుర్తించి, ఎరువుల కొరతను అత్యవసరంగా నివారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న గర్దాసు విక్రమ్



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 29:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద 0-5 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలకోసం నిర్వహిస్తున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం లోసర్పంచ్ గర్ధాస్ విక్రమ్ పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తల్లి తండ్రులు మీ 0-5సంవత్సరాల లోపు వయసున్న పిల్లలందరికి పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం నిర్మించాలన్నారు . ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల స్వామి జయసుధ, ఎం పి హెచ్ ఎ సునీత , ఆశ వర్కర్ లు వరమ్మ, బాలమణి తదితరులు పాల్గొన్నారు

# పేద విద్యార్థినులకు లయన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవ సైకిళ్ల పంపిణీ

**● లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షుడు తిరందాసు**





**తొలి అక్షరం/చౌటుప్పల్, జూన్ 28:** పేద విద్యార్థినులు విద్యను ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగించేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో ఆదివారం లయన్స్ భవన్‌లో సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ సభ్యులు దాచేపల్లి రాజు సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు పేద కుటుంబాలకు చెందిన విద్యార్థినులకు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షుడు తిరందాసు జగన్నాథ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినులు దూర ప్రాంతాలకు నడిచి పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితిని గుర్తించి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. సైకిళ్లు అందించడం ద్వారా విద్యార్థినుల సమయం ఆదా కావడంతో పాటు వారి విద్యాభ్యాసం మరింత సులభతరం అవుతుందని అన్నారు. సమాజ సేవలో భాగంగా విద్యకు ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని పేర్కొన్నారు. సైకిళ్లు అందుకున్న విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు లయన్స్ క్లబ్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, కార్యదర్శి అతహర్ పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, ఉప్పు ఆంజనేయులు, కాసుల వెంకటేశం, వేముల నరసింహ, చింతల ప్రభాకర్ రెడ్డి, క్లబ్ సభ్యులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల విశ్వాసమే వ్యాపార విజయానికి పునాది

**● ఆరాధ్య హోటల్‌ను ప్రారంభించిన 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్**





**తొలి అక్షరం/చౌటుప్పల్-జూన్ 28:** ఆహార పదార్థాల తయారీలో నాణ్యత, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని, మన్ననలను పొందాలని 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డు పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరాధ్య హోటల్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులకు ఎల్లప్పుడూ నాణ్యమైన, పరిశుభ్రమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని హోటల్ నిర్వాహకులకు సూచించారు. పరిశుభ్రతతో పాటు నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తేనే వ్యాపార సంస్థలు ప్రజల ఆదరణను పొందగలవని పేర్కొన్నారు. నూతనంగా హోటల్ ప్రారంభించిన యజమాని సతీష్‌కు ఆమె శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారంలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం హోటల్ యజమాని సతీష్ స్థానిక కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్లు ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్, కొయ్యడ శేఖర్ గౌడ్, కో-ఆప్షన్ మెంబర్ సందగళ్ల విజయ సతీష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, కాంగ్రెస్ నాయకులు చెవగోని వెంకటేష్ గౌడ్, వర్కాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుంకుడుపాములలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం







**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 28:** కుంకుడుపాముల గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని చిన్నారులకు పోలియో చుక్కలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గొలుసుల సత్తయ్య యాదవ్ ఉప సర్పంచ్ నల్ల మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, తల్లిదండ్రులకు పోలియో అవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు పులిగిల్ల పరమేష్ , కన్నెబోయిన శంకర్ , ఆశా వర్కర్ వసంత , అంగన్వాడీ టీచర్ విజయ లలిత పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరి

**● చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్**



**తొలి అక్షరం/చౌటుప్పల్ జూన్ 28:** పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వామ్యం కావాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "పల్స్ పోలియో ప్రతి బిడ్డకు రక్షణ కవచం" అని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో నిర్మూలనలో భాగస్వాములు కావాలని కోరారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ ప్రతి కుటుంబం, సమాజం బాధ్యత అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, పాక చిరంజీవి, చింతల ఉమామహేశ్వరి సాయిలు, ఎండి హనుబాయ్, బత్తుల జయమ్మ దాస్, వైద్యాధికారులు డా. సుమన్ కళ్యాణ్, డా. కాటమరాజు పాండురంగారావు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

**"నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు" చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన అధికారులు**



**తొలి అక్షరం/ఏన్కూర్, జూన్ 28:** రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఏన్కూర్ ప్రధాన సెంటర్‌లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూత్‌ను ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ నాగమణి కలిసి ప్రారంభించారు. అనంతరం 05 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా గుగులోతు లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ, "పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి" అని పిలుపునిచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ నాగమణి మాట్లాడుతూ, "నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు", "పోలియో రహిత సమాజమే మన దేశం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ మొబైల్ వైద్య బృందంతో కలిసి కొత్త మేడేపల్లి గ్రామాన్ని సందర్శించి, అక్కడ ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) శిక్షణ కోర్సు విద్యార్థినీలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# సిరి స్టోన్ మెటల్ క్రషర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 28:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "సిరి స్టోన్ మెటల్ క్రషర్" ను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్ లు నకిరేకల్ ఎమ్మెల్యే, ఆలేరు ఎమ్మెల్యే వేముల వీరేశం, బీర్ల అయిలన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు అనంతరం కంపెనీ డైరెక్టర్ సిరిగిరెడ్డి సంజీవ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు వారితో మార్కెట్ వైస్ చైర్మన్ మల్లా రెడ్డి మండల నాయకులు గ్రామ నాయకులు వివిధ సర్పంచులు తదితరులు ఉన్నారు.

# మునుగోడులో కొత్త చర్చకు కేంద్రబిందువుగా ఇ.ఎల్.వి. భాస్కర్

### సేవే లక్ష్యమా? ప్రజాసేవే ఆశయమా?

### ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు

**తొలి అక్షరం /చౌటుప్పల్,జూన్ 28:** మునుగోడు నియోజకవర్గ రాజకీయ, సామాజిక వర్గాల్లో ఈ మధ్య కాలంలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు ఇ.ఎల్.వి. భాస్కర్. రాజకీయ పదవిలో లేకపోయినా, ప్రజల మధ్య ఉంటూ విద్య, వైద్యం, నిరుద్యోగ యువత సంక్షేమం, ఆధ్యాత్మిక సేవల ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న వ్యక్తిగా ఆయన పేరు చర్చనీయాంశమవుతోంది.తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ద్వారా సమాజానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలను చేపడుతూ, సేవకు కొత్త నిర్వచనం ఇస్తున్నారని ఆయన అభిమానులు చెబుతున్నారు. రాజకీయాలకు అతీతంగా, మానవతా దృక్పథంతో ముందుకు సాగుతున్న ఆయన ప్రయత్నాలు ప్రజల్లో ఆదరణ పొందుతున్నాయి.**విద్యకు పెద్దపీట**సమాజ అభివృద్ధికి విద్యే పునాది అనే నమ్మకంతో ఇ.ఎల్.వి. భాస్కర్ విద్యార్థుల కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు మార్గదర్శనం చేయడం, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు యువతలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయి."ఒక విద్యార్థి చదివితే ఒక కుటుంబం అభివృద్ధి చెందుతుంది" అనే భావనతో ఆయన చేస్తున్న సేవలు అనేక కుటుంబాలకు ఆశాకిరణంగా మారుతున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.**విద్యార్థుల సౌకర్యార్థం రూ.60 లక్షల విలువైన రెండు బస్సుల ప్రభుత్వ పాఠశాలలకు అందజేత** నారాయణపురం మండలం మరియు పరిసర గ్రామాల విద్యార్థినీ, విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం మోడల్ స్కూల్‌కు రూ.30 లక్షల విలువైన బస్సును అందజేశారు. అలాగే గట్టుప్పల్ మండలం మరియు చుట్టుపక్కల గ్రామాల విద్యార్థుల కోసం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు మరో రూ.30 లక్షల విలువైన బస్సును అందించారు.ఈ రెండు బస్సుల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడంతో పాటు విద్యాభివృద్ధికి మరింత తోడ్పాటు అందనుంది.**వైద్య సేవల్లో మానవతా దృక్పథం**పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఆరోగ్య శిబిరాలు, వైద్య సహాయ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఇ.ఎల్.వి. భాస్కర్ సేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు సరిగా అందని పరిస్థితుల్లో ఆయన చేపడుతున్న








కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని చెబుతున్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ఆర్థిక సహాయం, వైద్య చికిత్సల కోసం చేయూత అందించడం వంటి చర్యలు ఆయనపై ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని పెంచుతున్నాయి.**పక్షవాత బాధితులకు అండగా ఇ.ఎల్.వి. భాస్కర్** పక్షవాతంతో బాధపడుతున్న నిరుపేద ప్రజలకు ఇ.ఎల్.వి. భాస్కర్ ఆశాకిరణంగా నిలుస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా మెరుగైన వైద్యం పొందలేని బాధితులను తన సొంత ఖర్చులతో బెంగళూరుకు తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ మానవతా సేవలను కొనసాగిస్తున్నారు. ప్రజల ఆరోగ్యమే తన ధ్యేయమన్న భావనతో ఆయన చేస్తున్న సేవలు మునుగోడు నియోజకవర్గంలో ప్రశంసలు అందుకుంటున్నాయి. **అనారోగ్య బాధితులకు అండగా ఇ.ఎల్.వి. భాస్కర్** అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు ఇ.ఎల్.వి. భాస్కర్ ఎప్పుడూ అండగా నిలుస్తున్నారు. వైద్య చికిత్సల కోసం అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తూ, బాధిత కుటుంబాలకు భరోసాగా నిలిచి మానవతా సేవలను కొనసాగిస్తున్నారు.**నిరుద్యోగ యువతకు అండగా** నేటి యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో నిరుద్యోగం ఒకటి. ఈ అంశాన్ని గుర్తించిన ఇ.ఎల్.వి. భాస్కర్ యువతకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించడం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం, ఉద్యోగ సమాచారాన్ని చేరవేయడం వంటి కార్యక్రమాల ద్వారా యువతకు అండగా నిలుస్తున్నారని తెలుస్తోంది."యువత బలపడితేనే సమాజం బలపడుతుంది" అనే ఆలోచనతో ఆయన ముందుకు సాగుతున్నారని ఆయనకు దగ్గరగా ఉన్నవారు చెబుతున్నారు.**అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ఇ.ఎల్.వి. భాస్కర్ చేయూత** గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఇ.ఎల్.వి. భాస్కర్ అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన భవనాలు, షెడ్ల నిర్మాణానికి సహకారం అందిస్తున్నారు. చిన్నారుల విద్య, పోషకాహారం, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఆయన చేపడుతున్న సేవలు ప్రజల ప్రశంసలు పొందుతున్నాయి.**క్రీడాకారులకు అండగా ఇ.ఎల్.వి. భాస్కర్** క్రీడా రంగంలో ప్రతిభ కనబరుస్తున్న యువతను ప్రోత్సహిస్తూ ఇ.ఎల్.వి. భాస్కర్ చేయూత అందిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన క్రీడాకారులకు అవసరమైన సహాయం, ప్రోత్సాహం అందిస్తూ వారి ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తున్నారు. యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు. **ఆధ్యాత్మిక సేవల్లో ప్రత్యేక గుర్తింపు**సామాజిక సేవలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ ఇ.ఎల్.వి. భాస్కర్ చురుకుగా పాల్గొంటున్నారు. దేవాలయాల అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాలకు సహకారం, భక్తులకు సౌకర్యాల కల్పన వంటి అంశాల్లో ఆయన చేస్తున్న సేవలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.ఆధ్యాత్మికత ద్వారా సమాజంలో నైతిక విలువలు పెంపొందాలని, యువత మంచి మార్గంలో నడవాలని ఆయన ఆకాంక్షిస్తున్నట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు.**ఏం ఆశిస్తున్నారు?**ఇ.ఎల్.వి. భాస్కర్ చేస్తున్న సేవల వెనుక రాజకీయ లక్ష్యాలు ఉన్నాయా? లేక స్వచ్ఛమైన ప్రజాసేవే ధ్యేయమా? అనే చర్చ ప్రస్తుతం మునుగోడులో జరుగుతోంది. అయితే ఆయన మాత్రం ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు కొనసాగిస్తానని చెబుతున్నట్లు తెలుస్తోంది.**ప్రజలు ఆదరిస్తారా?**సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్లిన నాయకులను మునుగోడు ప్రజలు ఎప్పుడూ ఆదరించారు. అదే విధంగా ఇ.ఎల్.వి. భాస్కర్ కూడా తన సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తూ ప్రజలకు దగ్గరవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో, యువతలో, సామాజిక వర్గాల్లో ఆయనకు క్రమంగా ఆదరణ పెరుగుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.**రాజకీయంగా ప్రభావం చూపగలరా?**మునుగోడు రాజకీయాల్లో ప్రస్తుతం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బలమైన నాయకుడిగా ఉన్నారు. అయితే ప్రజాసేవా కార్యక్రమాలతో ముందుకు వస్తున్న ఇ.ఎల్.వి. భాస్కర్ భవిష్యత్తులో రాజకీయంగా ఎంత మేర ప్రభావం చూపుతారనే అంశం ఆసక్తికరంగా మారింది.ప్రస్తుతం ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు, ప్రజల్లో పెరుగుతున్న గుర్తింపు చూస్తే మునుగోడు రాజకీయాల్లో ఒక ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగే అవకాశాలపై చర్చ జరుగుతోంది. అయితే రాజకీయాల్లో అంతిమ నిర్ణయం ప్రజలదే. ప్రజల విశ్వాసాన్ని ఎంతగా గెలుచుకుంటారన్నదే భవిష్యత్తును నిర్ణయించనుంది.**కోమటిరెడ్డికి ప్రత్యామ్నాయ శక్తిగా ఇ.ఎల్.వి. భాస్కర్?**విద్య, వైద్యం, నిరుద్యోగ యువత సంక్షేమం, ఆధ్యాత్మిక సేవల ద్వారా ప్రజల్లో గుర్తింపు పెంచుకుంటున్న ఇ.ఎల్.వి. భాస్కర్ పేరు ప్రస్తుతం మునుగోడులో బలంగా వినిపిస్తోంది. అయితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి బలమైన నాయకుడికి గట్టి పోటీ ఇవ్వాలంటే సేవలతో పాటు బలమైన రాజకీయ వ్యవస్థ, ప్రజా మద్దతు అవసరం. ప్రస్తుతం మాత్రం భాస్కర్ ప్రత్యామ్నాయ నాయకుడిగా చర్చకు వస్తున్నారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.**ముగింపు** పదవి లేకపోయినా ప్రజల మధ్య ఉండి సేవ చేయాలనే తపన, విద్యకు ప్రాధాన్యం, పేదలకు వైద్య సహాయం, యువతకు అండగా నిలవడం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం వంటి అంశాలతో ఇ.ఎల్.వి. భాస్కర్ పేరు మునుగోడు నియోజకవర్గం లో రోజురోజుకు బలంగా వినిపిస్తోంది. సేవను ఆయుధంగా చేసుకుని ముందుకు సాగుతున్న ఆయన ప్రయాణం భవిష్యత్తులో ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాల్సి ఉంది. ప్రస్తుతం మాత్రం "ప్రజల మనిషి"గా గుర్తింపు పొందే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారనే అభిప్రాయం పలువురిలో వ్యక్తమవుతోంది.

# అభివృద్ధికి ఆమడ దూరంలో దళిత కాలనీలు: కాలనీ ఏర్పడి 50 ఏళ్లైనా తప్పని డ్రైనేజీ కష్టాలు

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 28:**దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో దూసుకుపోతున్నా, దళిత కాలనీలు మాత్రం నేటికీ కనీస మౌలిక వసతులకు నోచుకోక అభివృద్ధికి ఆమడ దూరంలో కొట్టుమిట్టాడు తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జల్లెల పెంటయ్య అన్నారు రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళిత కాలనీలలో సర్వే నిర్వహించి పలు సమస్యలు తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత కాలనీలు ఏర్పడి దాదాపు 50 ఏళ్లు గడుస్తున్నా, నేటికీ ఇక్కడ సరైన డ్రైనేజీ (మురుగునీటి పారుదల) వ్యవస్థ లేకపోవడం స్థానిక ప్రజల దుర్భర స్థితికి అద్దం పడుతోందని సరైన డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరంతా వీధుల్లోనే నిలిచిపోతోందని దీంతో కాలనీలన్నీ బురదమయంగా మారి, నడవడానికి




కూడా వీల్లేని పరిస్థితి ఏర్పడిందని అవేదన వ్యక్తం చేశారు నిలిచిన మురుగునీటి వల్ల దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోయి.. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నా యి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారు.50 ఏళ్ల చరిత్ర ఉన్న కాలనీపై ఈ స్థాయి వివక్ష చూపడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ




అధికారులు మరియు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన ఈ దళిత కాలనీలో శాశ్వత డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటి సభ్యులు మాజీ ఎంపిపి నాగటి ఉపేందర్ పార్టీ సీనియర్ నాయకులు బండ జగన్మోహన్ రెడ్డి, బోయిని మల్లేష్, నేమనంది లింగయ్య,నాగటి మహేష్, ఏభూషి సాయిలు , నాగటి నరేష్, నోముల లక్ష్మమ్మ, లింగయ్య పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కరణలకు స్వీకారం చుట్టిన మహానేత పివి...

- డీసీసీ అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళి నాయక్






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూన్ 28:** ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహానేత మాజీ ప్రధాని పివి నరసింహారావు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళి నాయక్ కొనియాడారు. భారత మాజీ ప్రధాని, స్వర్గీయ పీవీ నరసింహారావు జన్మదినం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన మహోన్నత నాయకుడు పీవీ అని కొనియాడారు. గతంలో ఆయనతో కలిసి నడిచిన వారిని, ఆయన సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ చైర్పర్సన్ గుగులోత్ జ్యోతి, వార్డ్ కౌన్సిలర్లు బోళ్ల రాజు, సరిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రైత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాట పడాలి: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూన్ 28:** పోలియో రైత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సూచించారు. ఆదివారంజిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి రవి రాథోడ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ లోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ముఖ్య అతిథిగా పాల్గొని 0-5 లోపు పిల్లలకు పోలియో చుక్కలు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలో పిల్లలందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలన్నారు.29,30, మంగళవారం మూడు రోజులలో జిల్లాలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలు గిరిజన తండాలలో వైద్య సిబ్బంది ఈ చుక్కల




మందును అందిస్తారన్నారు.పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పిల్లలకి పోలియో రాకుండా పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుటకు ప్రతి ఒక్కరూ ముందుండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర పల్స్ పోలియో పరిశీలకులు డాక్టర్ జాన్ బాబు పట్టణంలోని సాలార్ తండా పల్స్ పోలియో చుక్కల కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి 100% పిల్లలకు పోలియో చుక్కలు అందజేయాలని సూచించారు.పల్స్ పోలియో కార్యక్రమం పూర్తి అయిన సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో 469 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసి 76,660 మంది పిల్లలకు గాను73,570 వేసినట్లు అనగా 96% వేసినట్లుగా ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు, మున్సిపల్ చైర్మన్ జ్యోతి , వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శివకుమార్ , డిప్యూటీ డెమో రాజ్ కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ స్వామి, పురుషోత్తం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్‌తో రైతులకు ప్రయోజనం

- పి ఎం. కుసుమ్ ఆధ్వర్యంలో మొదటి ప్లాంట్
- రామన్నపేటలో సౌర విద్యుత్ ప్లాంట్ ప్రారంభం



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 28:** రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామంలో ఆదివారం సౌర విద్యుత్ ప్లాంటును ట్రాన్సకో ఎస్. ఈ సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్లింకో ఎనర్జీ ఇంజనీరింగ్ వైస్ ప్రెసిడెంట్ దీపక్ మనోడి మాట్లాడుతూ సౌర విద్యుత్ తో రైతులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. తెలంగాణాలో మొట్టమొదటి సోలారప్లంట్ రామన్నపేట లో ప్రారంభించమని అన్నారు. రాబోవు రెండు వారాల్లో తెలంగాణ వ్యాప్తంగా 10 నుండి 15 ప్లాంట్ లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పి సి భాగస్వామ్యం గా స్లింకో ఎనర్జీ ఇంజనీరింగ్ పూర్తి స్థాహి మద్దతుతో ప్రాజెక్టు లను అమలు చేసిందని తెలిపారు.ఈ సందర్భంగా ప్లాంట్ యజమానులు జీవనరెడ్డి, పద్మారావు లను అభినందించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డి . ఈ మల్లికార్జున్, డి. ఈ. ఎం ఆర్ టి విజయభాస్కర్, ఏ డి ఈ శ్రీకాంత్, ఏ. ఈ. కోటేశ్వర్రావు, సబ్స్టేషన్ సిబ్బంది,ప్రాజెక్ట్ డెవలపర్స్, సింకో ఇంజనీర్స్ పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తండాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ**
**గిరిజన నేతలకు ఎమ్మెల్యే భరోసా**
**25 ఏళ్లుగా అండగా ఉన్న గిరిజన సోదరులకు ఎమ్మెల్యే శంకర్ కృతజ్ఞతలు**




**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 28:** గిరిజనుల సమగ్ర అభివృద్ధి, తండాలకు మౌలిక సదుపాయాల కల్పన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం తన నివాసంలో నియోజకవర్గంలోని గిరిజన నాయకులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫరూక్‌నగర్, కొత్తూరు, కొందుర్గు, నందిగామ, చౌదరిగూడ, కేశంపేట మండలాలకు చెందిన గిరిజన నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై తమ తండాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి అవసరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత 25 సంవత్సరాలుగా గిరిజన సమాజంతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని, రాజకీయ జీవితంలో వారి సహకారం ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. వారి ఆశీస్సులు, మద్దతుతోనే ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందని కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్లలో అనేక గిరిజన తండాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తండాలకు ప్రత్యేక నిధులు కేటాయించి సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యాలు, కమ్యూనిటీ భవనాలు, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి పనులు చేపడుతున్నామని వివరించారు. ప్రతి తండాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గిరిజన యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. విద్యార్థులకు హాస్టళ్లు, స్కాలర్‌షిప్‌లు, కోచింగ్ సదుపాయాలు, రైతులకు వ్యవసాయ సహాయం, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.

## ఉప్పరిగడ్డలో పల్స్ పోలియో కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సర్పంచ్ చందు నాయక్

**• 05 ఏళ్ల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి: సర్పంచ్ చందు నాయక్ • పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి: ఉప్పరిగడ్డలో అవగాహన**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 28:** షాద్ నగర్ నియోజకవర్గం లోని రూక్‌నగర్ మండలంలోని ఉప్పరిగడ్డ గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చందు నాయక్ లాంఛనంగా ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చందు నాయక్ మాట్లాడుతూ, పోలియో అనేది చిన్నారుల్లో శాశ్వత వైకల్యానికి దారితీసే ప్రమాదకర వ్యాధి అని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని, 0 నుంచి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పిల్లల ఆరోగ్య రక్షణ ప్రతి కుటుంబం బాధ్యత అని, గ్రామంలో ఏ చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజలంతా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమం





**తొలి అక్షరం/రామన్నపేట 28:** రామన్నపేట మండలంలోని వివిధ గ్రామాలలో పల్స్ పోలియో వ్యాక్సిన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. రామన్నపేట పల్స్ పోలియో బూత్‌ను రామన్నపేట సర్పంచ్ గారికే .సత్యనారాయణ ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూత్‌లను సంబంధిత గ్రామ పంచాయతీల సర్పంచుల చేత ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ అందించడం జరిగింది. రామన్నపేట మండలానికి నిర్దేశించిన లక్ష్యం 3,217 మంది పిల్లలు కాగా, అందులో 3,014 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది తద్వారా 94% వ్యాక్సినేషన్ పూర్తి చేయటం జరిగినది.. మిగిలిన వారికీ ఇంటికి ఇంటికి తిరిగి రేపు ఎల్లుండి వేస్తారని వైద్యాధికారి డాక్టర్. అశ్విని కుమార్ తెలియజేసినారు.

## చిన్నారుల ఆరోగ్య రక్షణకు పోలియో చుక్కలు తప్పనిసరి

**మోత్కూలగూడ మాజీ సర్పంచ్ ఎల్లమ్మ నరసింహులు**

**మోత్కూలగూడ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం**



**తొలి అక్షరం/నందిగామ, జూన్ 28:** నందిగామ మండలం మోత్కూలగూడ గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ ఎల్లమ్మ నరసింహులు ప్రారంభించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ నరసింహులు మాట్లాడుతూ, పోలియో నిర్మూలనలో ప్రతి తల్లిదండ్రి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారిని జీవితాంతం వికలాంగత్వం నుంచి రక్షించవచ్చని అన్నారు. ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ప్రభుత్వ నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గిరాయ గుట్టలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించిన కృష్ణవేణి హరి నాయక్

**• 05 ఏళ్ల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ • పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి గిరాయ లో అవగాహన**



**తొలి అక్షరం/ఫరూక్ నగర్, జూన్ 28:** ఫరూక్ నగర్ మండలం, గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ మాట్లాడుతూ, పోలియో అనేది చిన్నారుల్లో శాశ్వత వైకల్యానికి దారితీసే ప్రమాదకర వ్యాధి అని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని, 0 నుంచి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పిల్లల ఆరోగ్య రక్షణ ప్రతి కుటుంబం బాధ్యత అని, గ్రామంలో ఏ చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజలంతా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, వార్డు సభ్యులు సరిత కిషన్ ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ , టీచర్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్నారం గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

**- NREGS నిధులతో అభివృద్ధి పనుల ప్రారంభం**
**భూమిపూజ నిర్వహించిన రాయికల్ శ్రీనివాస్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 28:** ఫరూక్‌నగర్ మండలంలోని అన్నారం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (NREGS) నిధులతో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం భూమిపూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లావణ్య రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పన దిశగా ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందని తెలిపారు. (NREGS) నిధులను సద్వినియోగం చేస్తూ గ్రామాల రూపురేఖలు మార్చేలా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. గ్రామ ప్రజలు కూడా అభివృద్ధి పనుల్లో భాగస్వాములై వాటి పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివశంకర్ యాదవ్, మాజీ సర్పంచ్ రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘు గౌడ్, రాములు యాదవ్, దేవేందర్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 28:** రామన్నపేట మండలం నీర్నే ముల గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కన్నెబోయిన. కిష్టయ్య కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ గ్రామ యువకులు కలిసి రూ. 8,000లను ఆర్థిక సాయంగా అందజేశాము. ఇది చిన్న సహాయం అయినా, ఆ కుటుంబానికి ఈ కష్ట సమయంలో కొంత ధైర్యం ఇవ్వాలని చేసిన ప్రయత్నం. మన ఊరివాళ్లం అందరం కలిసి ఉన్నామనే భావన వారికి చేరాలని కోరుకున్నారు.

## 59 డివిజన్ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం..



**తొలి అక్షరం/కరీంనగర్ జూన్ 28:** ఈరోజు 59వ డివిజన్ కార్యాలయంలో పల్స్ పోలియో రోగనిరోధక కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్ చిన్నారులకు పోలియో చుక్కలు వేయిస్తూ వ్యాధి నిర్మూలనలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం మరియు మంగళవారం కూడా మా డివిజన్ కార్యాలయంలో ఈ రోగనిరోధక కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఐదేళ్లలోపు చిన్నారుల తల్లిదండ్రులు తప్పకుండా తమ పిల్లలను తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించుకోవాలని డివిజన్ కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో పోలియో రహిత సమాజం నిర్మాణమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు.



# ప్రతి అర్హుడి ఓటు ప్రజాస్వామ్యానికి బలం

**ప్రతి అర్హుడి ఓటు నమోదయ్యే వరకు అప్రమత్తంగా పనిచేయాలి**

**ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్**

**చించోడు గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పరిశీలన**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 28:** భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ ఆదివారం చించోడు గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులతో మాట్లాడి కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో నమోదు కావడం అత్యంత ముఖ్యమని, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఇది కీలకమని అన్నారు. రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని సూచించారు. జూలై 24 వరకు కొనసాగనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి బూత్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, జూలై 30న విడుదల కానున్న ముసాయిదా ఓటర్ల జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తున్నందున ప్రజలు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగా ఓటు హక్కు పొందిన యువత తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, చిరునామా మార్పులు, పేర్ల సవరణలు, ఇతర వివరాల్లో మార్పులు ఉంటే వెంటనే నమోదు చేయించుకోవాలని సూచించారు. బూత్ స్థాయి ప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రతి కుటుంబాన్ని సంప్రదించి అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోవడం, వివరాల్లో పొరపాట్లు లేదా ఇతర లోపాలు గుర్తిస్తే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయించాలని సూచించారు. ప్రతి బూత్‌లో పార్టీ నాయకులు, బూత్ కమిటీలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ మండల ఇన్‌చార్జిలు జితేందర్ రెడ్డి, కరుణాకర్, బాదేపల్లి సిద్ధార్థ, చించోడు గ్రామ సర్పంచ్ ఆర్. శ్రీనివాస్, ఎండీ బాబా, శ్రీధర్, శ్రీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఎన్. రాజు, ప్రసాద్, శ్యాంప్రసాద్, జగదీష్, శేఖర్, రాజేందర్ రెడ్డి, రఘురాం, గిరిధర్, గౌస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలియో మహమ్మారిని తరిమికొట్టాలి

**• గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్ • వెల్జర్లలో పల్స్ పోలియో కార్యక్రమం**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 28:** ఫరూక్‌నగర్ మండలం వెల్జర్ల గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం మరియమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్ లాంఛనంగా ప్రారంభించి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్. బాబు నాయక్ మాట్లాడుతూ, చిన్నారుల్లో అంగవైకల్యాన్ని నివారించేందుకు పోలియో చుక్కలు ఎంతో కీలకమని అన్నారు. పోలియో బారిన పడకుండా పిల్లలను సంపూర్ణంగా రక్షించాలంటే ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో మందు వేయించాలని సూచించారు. ఐదేళ్లలోపు ఉన్న బాలబాలికలందరూ పోలియో చుక్కలు వేయించుకోవాలని, తల్లిదండ్రులు ఈ విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని కోరారు.పోలియో వంటి ప్రమాదకర వ్యాధులను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన భావితరాల నిర్మాణానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీసీల ఐక్యతే సమాజాభివృద్ధికి బాట

**డాక్టర్ పుంజాల వినయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జాతీయ బీసీ సేన నేతలు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 28:** బీసీ సమాజం రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో మరింత బలోపేతం కావాలంటే ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సంవిధాన్ బచావో ఆల్ ఇండియా చైర్మన్ డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఫామ్‌హౌస్‌లో జాతీయ బీసీ సేన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్యాట జయ శ్రీకాంత్ తన బృందంతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక, సేవా కార్యక్రమాల గురించి జయ శ్రీకాంత్ డాక్టర్ వినయ్ కుమార్‌కు వివరించారు. అనంతరం బీసీల అభ్యున్నతి, భవిష్యత్ కార్యాచరణ, సామాజిక సాధికారత, రాజకీయ ప్రాధాన్యత పెంపు వంటి అంశాలపై ఇరువురి మధ్య సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ మాట్లాడుతూ, తన తండ్రి దివంగత పుంజాల శివశంకర్ బీసీల సంక్షేమం కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. బీసీ వర్గాల అభివృద్ధి కోసం సమిష్టి కృషి అవసరమని, కులాలు, ప్రాంతాల పేరుతో విభజన కాకుండా ఒకే వేదికపైకి వచ్చి తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, విద్యా పరంగా బీసీలు మరింత ముందుకు రావడానికి సంఘటిత శక్తి ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. బీసీ సమాజ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. జాతీయ బీసీ సేన నాయకులు మాట్లాడుతూ, బీసీల హక్కుల సాధన, సామాజిక న్యాయం, విద్యా మరియు ఉపాధి అవకాశాల పెంపు కోసం సంస్థ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ పథకాలు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరంపల్లి ఉపసర్పంచ్ మున్నూరు మహేందర్, గంగ్రాతి బాలకృష్ణ, ఎంగన్నోళ్ల ప్రవీణ్ కుమార్, చక్రి, శ్రీధర్, అనిల్, శేఖర్, నరేష్, భాను పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** శాయంపేట జాగీర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో 1997-1998 సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.దాదాపు ఇరవై ఎనిమిది ఏళ్ల తర్వాత తమ స్నేహితులు,చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సందడిగా గడిపారు.హన్మకొండ జిల్లా ఖాజీపేట మండలం శాయంపేట జాగీర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో 1997-1998 సంవత్సరం కార్యక్రమాన్ని ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల శాయంపేట జాగీర్ ఆవరణ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తమ గురువులను సన్మానించి వారి ఆశీర్వాదాలను పొందారు.ఈ సందర్భంగా ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు.జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు.తమపై విద్యార్థుల ప్రేమాభినాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు.విద్యార్థినీవిద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.పూర్వ గురువులు మామిడాల రాజేంద్రమ్,బండ రవీందర్,నరేంద్ర స్వామి,కిరణ్ కుమార్,జవహర్,రఘు చందర్ రావు,ఉప్పలయ్య లకు శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు మామిండ్ల సురేష్,గుజ్జెటి దశరథం,పిండి సురేశ్,గోనె శ్యామ్ బి రజిత,కె.రజిత,ఇందిర వేద కుమారి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలి

**• సీపీఎం పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ డిమాండ్**





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 28:** అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే కేటాయించాలని, ప్రస్తుతం నెలకొన్న సమస్యలను మున్సిపల్ అధికారులు తక్షణమే పరిష్కరించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ డిమాండ్ చేశారు.ఆదివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్‌రూమ్ కాలనీలను సందర్శించిన సందర్భంగా ఆయన స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, ఇళ్లు ఉన్న పలువురికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించడంతో వారు ఇళ్లకు తాళాలు వేసి ఖాళీగా ఉంచుతున్నారని ఆరోపించారు. మరోవైపు నిజంగా ఇల్లు లేని నిరుపేదలు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్నప్పటికీ వారికి అధికారిక కేటాయింపులు జరగలేదని తెలిపారు.అర్హుల ఎంపికలో ప్రభుత్వం, స్థానిక పాలకవర్గం పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి మాత్రమే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని కోరారు.కాలనీలో విద్యుత్, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వంటి కనీస మౌలిక వసతులు సక్రమంగా లేవని, ఎక్కడ చూసినా చెత్తకుప్పలు, మురుగునీరు నిల్వ ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టి, తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.రాత్రి వేళల్లో దొంగతనాలు పెరుగుతున్నాయని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని, పోలీసులు కాలనీలో రాత్రిపూట క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు.అదేవిధంగా ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికులు కూడా కాలనీలో నివసిస్తున్నారని పేర్కొన్నారు. ఇళ్లు ఉన్నవారికి కాకుండా, ఇల్లు లేని నిజమైన పేదలను గుర్తించి వారికి మాత్రమే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులపై సమగ్ర విచారణ జరిపించి, అర్హులైన వారికే ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని శ్రీను నాయక్ విజ్ఞప్తి చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే దశలవారీగా ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పి. లక్ష్మి, పారిజాత రాజు, ఆంజనేయులు గౌడ్, లక్ష్మి, మహమ్మద్ బాబు, అంజమ్మ, పార్వతమ్మ, కావలి రాజు, శీను, కె. మహేశ్వరి, ఎస్. లక్ష్మి, నిరంజన్ గౌడ్ పాల్గొన్నారు.

# మద్దులపల్లి గ్రామంలో పోలియో చుక్కలు

**సర్పంచి సరిత ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు**




**తొలి అక్షరం/మహాదేవాపూర్ :జూన్ 28:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సరిత మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి ప్రాణాంతక పోలియో వ్యాధి నుంచి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ వేయించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, ఆశ వర్కర్ స్వరూప, అంగన్‌వాడీ టీచర్లు శ్రీకళ, సుచరిత, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామంలోని అర్హులైన చిన్నారులందరికీ పోలియో చుక్కలు అందించేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు.




# పోలియో నివారణకు రెండు చుక్కలు..

**బూర్గుల గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం..**

**చిన్నారుడికి పోలియో చుక్కలు వేస్తున్న అంగన్వాడీ టీచర్ కే. శ్రీలత..**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 28:** పోలియో నివారణకు రెండు చుక్కలు నిండు జీవితం అనే సందేశంతో 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కల వేయాలని బూర్గుల అంగన్వాడీ టీచర్ శ్రీలత అన్నారు.ఆదివారం ఫరూఖ్ నగర్ మండలంలోని బూర్గుల పీహెచ్ సి లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలియో నివారణలో భాగంగా శీ నుండి 5 సంవత్సారాల వయస్సు గల పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో,ఆశ వర్కర్ సునీత మమత తదితరులు పాల్గొన్నారు.

## లగేజీ ప్యాకప్.. ఇక చాలురా బాబు ఇంటికెళ్లు



భారత టీ20 జట్టులో స్పిన్ ఆల్‌రౌండర్ స్థానం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సుదీర్ఘకాలంగా అవకాశాలు పొందుతున్నా ఆకట్టుకోలేకపోతున్న వాషింగ్టన్ సుందర్ ఫామ్ సెలెక్టర్లకు పెద్ద తలనొప్పిగా మారింది. ఐపీఎల్ 2026లో గుజరాత్ టైటాన్స్ తరపున బ్యాటర్‌గా పర్వాలేదనిపించినా, బౌలింగ్‌లో మాత్రం పూర్తిగా తేలిపోయాడు. ఐర్లాండ్‌తో జరిగిన తొలి టీ20లో బాధ్యతారహితమైన షాట్ ఆడి వికెట్ పారేసుకోవడమే కాకుండా, బౌలింగ్‌లోనూ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నాడు. 2017లో అరంగేట్రం చేసిన సుందర్, ఇప్పటివరకు 61 అంతర్జాతీయ టీ20లు ఆడినా ఎక్కడా తనదైన ముద్ర వేయలేకపోయాడు. ఈ నేపథ్యంలో 2028 టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ సుందర్ స్థానాన్ని భర్తీ చేయగల ముగ్గురు అద్భుతమైన ఆటగాళ్లపై కన్నేసింది. ఆ ముగ్గురు ఎవరో ఇప్పుడు చూద్దాం.

1. అనుకుల్ రాయ్: దేశీ టోర్నీల సంచలనం.. ఝార్ఖండ్ స్టార్ ఆల్‌రౌండర్ అనుకుల్ రాయ్ ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. గత సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో ఏకంగా 18 వికెట్లు పడగొట్టి 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచాడు. ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున బౌలింగ్‌తో పాటు అవసరమైనప్పుడు బ్యాట్‌తోనూ మెరుపులు మెరిపించాడు. వాషింగ్టన్ సుందర్ తరహాలోనే స్పిన్ వేయగల, దిగువ వరుసలో వేగంగా పరుగులు రాబట్టగల సామర్థ్యం అనుకుల్ సొంతం. భారత జట్టుకు కావలసిన అసలైన లోయర్-ఆర్డర్ హిట్టర్ మరియు వికెట్ టేకింగ్ ఆప్షన్‌గా అనుకుల్ రాయ్ సరిగ్గా సరిపోతాడు. ఇండియా-ఎ జట్టులో నిలకడగా రాణిస్తూ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించిన యువ ఆటగాడు హర్ష్ దూబే. ఇప్పటికే టెస్టు, వన్డే జట్లకు ఎంపికైన ఈ విదర్భ ఆల్‌రౌండర్, టీ20ల్లోనూ సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నాడు. ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమిన్స్ హర్ష్ దూబే ప్రతిభను నమ్మి వరుసగా అవకాశాలు ఇచ్చాడు. సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో కేవలం 6.35 ఎకానమీతో బౌలింగ్ చేసి పరుగులను కట్టడి చేయడంలో తనేంటో నిరూపించుకున్నాడు. సుందర్‌కు ప్రత్యామ్నాయంగా సుదీర్ఘకాలం ౧ సేవలందించగల సత్తా ఈ యువకుడికి ఉంది.

## వాడిని నమ్మితే ఇజ్జత్ పాయే

టీ20 ప్రపంచకప్ గెలిచిన అహంకారంతో ఐర్లాండ్ గడ్డపై అడుగుపెట్టిన టీమిండియాకు తొలి మ్యాచ్‌లోనే ఘోర పరాభవం ఎదురైంది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో పూర్తిగా విఫలమై 34 పరుగుల తేడాతో ఐర్లాండ్ చేతిలో చారిత్రాత్మక ఓటమిని చవిచూసింది. ఈ ఘోర పరాజయం తర్వాత భారత నయా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ స్పందిస్తూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు.పిచ్ 180 పరుగులది కాదు.. బౌలర్లే సర్వనాశనం చేశారు..!మ్యాచ్ ముగిసిన అనంతరం కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ తమ ఓటమికి ప్రధాన కారణం బౌలింగ్ వైఫల్యమేనని కుండబద్దలు కొట్టాడు. ఈ పిచ్ అంత పెద్ద స్కోరుకు అనుకూలమైనది కాదని, పక్కా ప్రణాళికలు లేకుండా బౌలింగ్ చేయడం వల్లే ఐర్లాండ్ భారీ స్కోరు సాధించిందని అన్నాడు. ఈ పిచ్‌పై 140 కంటే ఎక్కువ పరుగులు సాధించడం చాలా కష్టమని, బౌలర్లు క్రమశిక్షణ తప్పడం వల్లే చేతులు ఎత్తేయాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశాడుపవర్‌ప్లేలో బౌలర్లు బాగానే రాణించి రెండు వికెట్లు తీసినప్పటికీ, మిడిల్ ఓవర్లలో (మధ్య ఓవర్లలో) ప్రణాళికలను సరిగ్గా అమలు చేయలేకపోయామని అయ్యర్ అంగీకరించాడు. గ్రౌండ్ బౌండరీలు చిన్నగా ఉన్నాయని తెలిసి కూడా స్ట్రెయిట్ షాట్లు ఆడేలా బౌలర్లు బంతులు వేశారని, దానిని ఐర్లాండ్ బ్యాటర్లు పూర్తిగా అనుకూలంగా మార్చుకుని పరుగులు రాబట్టారని అసహనం వ్యక్తం చేశాడు. ఐర్లాండ్‌ను 140 పరుగులకే కట్టడి చేసి ఉంటే లక్ష్యాన్ని సులువుగా ఛేదించేవాళ్లమని అభిప్రాయపడ్డాడు.ప్రసిద్ధ్ కృష్ణ, సుందర్ చెత్త బౌలింగ్.. సగం స్కోరు వీళ్లదే..!టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ జట్టు 9 వికెట్లు కోల్పోయి 182 పరుగుల భారీ స్కోరు చేసింది. ఐర్లాండ్ కెప్టెన్ లోర్కాన్ టక్కర్ 36 బంతుల్లో 50 పరుగులతో చెలరేగాడు. భారత బౌలర్లలో ఇద్దరు ప్లేయర్లు దారుణంగా విఫలమై జట్టు ఓటమిని శాసించారు. పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ తన నాలుగు ఓవర్ల కోటాలో ఏకంగా 57 పరుగులు సమర్పించుకోగా, స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ వేసిన ఒకే ఒక్క ఓవర్లో ఐర్లాండ్ బ్యాటర్లు 19 పరుగులు పిండుకున్నారు. ఐర్లాండ్ చేసిన మొత్తం స్కోరులో దాదాపు సగం పరుగులు ఈ ఇద్దరి బౌలింగ్ లోనే రావడం గమనార్హం.ఇది కూడా చదవండి: కెప్టెన్‌గా తొలి మ్యాచ్.. ఆ చెత్త లిస్ట్‌లో నంబర్ 1గా శ్రేయాస్.. నెక్ట్స్ పేరు చూస్తే ఫ్యాన్స్ హర్ట్ అవ్వాల్సిందే?అభిషేక్ శర్మ ఒంటరి పోరాటం.. మిగతా వారంతా



అట్టర్ ఫ్లాప్..!

183 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టుకు ఆరంభంలోనే షాక్ తగిలింది. మొదటి ఓవర్లో 16 పరుగులు వచ్చినప్పటికీ, రెండో ఓవర్ తొలి బంతికే సంజూ శాంసన్ (5) అవుట్

## రూ.1.02 లక్షల లోపు అత్యుత్తమ మైలేజీనిచ్చే స్కూటర్లు



మీరు ప్రయాణానికి సరసమైన, అందమైన, మంచి మైలేజీ ఇచ్చే స్కూటర్ కోసం చూస్తున్నట్లయితే ఇవి తెలుసుకోవాల్సిందే. మార్కెట్లో ఎన్నో స్కూటర్ కంపెనీలు, వందలాది ఎలక్ట్రిక్ వాహనాలు (జుఎలు) ఉండటంతో ప్రతిరోజూ అనేక కొత్త మోడళ్లు పరిచయం అవుతుండటంతో వాహనదారులు గందరగోళానికి గురవుతున్నారు. ఇలాంటి వాతావరణంలో మీరు ఆఫీసు ఉపయోగం కోసం ఒక వాహనాన్ని కొనాలని చూస్తున్నారా? అయితే ఈ వాహనాల గురించి తెలుసుకోవాల్సిందే. యమహా ఏరాక్స్ 155: ఇది ప్రస్తుతం భారతీయ యువతలో అత్యంత ప్రజాదరణ పొందిన 'పెర్ఫార్మెన్స్ మ్యాక్సీ స్కూటర్'. దీని ఎక్స్-షోరూమ్ ధర సుమారుగా రూ. 1.43 లక్షల నుండి రూ. 1.46 లక్షల వరకు ఉంటుంది. సొగసైన ట్విన్-హాజుణ హెడ్‌లైట్లు మరియు క్లాసీ ఫ్రంట్ డిజైన్‌తో దీని రూపం చాలా స్పోర్టీగా ఉంటుంది. ఆఫీసుకు వెళ్లేవారు దీనిపై ప్రయాణిస్తున్నప్పుడు దీని పదునైన, ప్రత్యేకమైన రూపం రోడ్డుపై ఉన్న ప్రతి ఒక్కరి దృష్టిని నిస్సందేహంగా ఆకర్షిస్తుంది. ఇది 42- 48కిలో మీటర్ల మైలేజీ ఇస్తుందని తెలుస్తోంది. ఈ స్కూటర్‌కు =15లో ఉన్నటువంటి అదే 155ఎఎ, లిక్విడ్-కూల్డ్, 4-వాల్వ్ ఇంజన్‌ను అమర్చారు. ఇది 14.75 ఎష్ట్రజూ పవర్, 13.9 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని ముఖ్య ఫీచర్లలో ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, సింగిల్-ఛానల్ ాదీూతో కూడిన ఫ్రంట్ డిస్క్ బ్రేకులు, బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన డిజిటల్ కన్సోల్ ఉన్నాయి. దీని పెద్ద 14-అంగుళాల అల్లాయ్ వీల్స్, వెడల్పాటి టైర్లు రైడింగ్ చేసేటప్పుడు అద్భుతమైన స్థిరత్వాన్ని అందిస్తాయి.యమహా ఏరాక్స్ 155: ఇది ప్రస్తుతం భారతీయ యువతలో అత్యంత ప్రజాదరణ పొందిన 'పెర్ఫార్మెన్స్ మ్యాక్సీ స్కూటర్'. దీని ఎక్స్-షోరూమ్ ధర సుమారుగా రూ. 1.43 లక్షల నుండి రూ. 1.46 లక్షల వరకు ఉంటుంది. సొగసైన ట్విన్-హాజుణ హెడ్‌లైట్లు మరియు క్లాసీ ఫ్రంట్ డిజైన్‌తో దీని రూపం చాలా స్పోర్టీగా ఉంటుంది. ఆఫీసుకు వెళ్లేవారు దీనిపై ప్రయాణిస్తున్నప్పుడు దీని పదునైన, ప్రత్యేకమైన రూపం రోడ్డుపై ఉన్న ప్రతి ఒక్కరి దృష్టిని నిస్సందేహంగా ఆకర్షిస్తుంది. ఇది 42- 48కిలో మీటర్ల మైలేజీ ఇస్తుందని తెలుస్తోంది. ఈ స్కూటర్‌కు =15లో ఉన్నటువంటి అదే 155ఎఎ, లిక్విడ్-కూల్డ్, 4-వాల్వ్ ఇంజన్‌ను అమర్చారు. ఇది 14.75 ఎష్ట్రజూ పవర్, 13.9 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని ముఖ్య ఫీచర్లలో ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, సింగిల్-ఛానల్ ాదీూతో కూడిన ఫ్రంట్ డిస్క్ బ్రేకులు, బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన డిజిటల్ కన్సోల్ ఉన్నాయి. దీని పెద్ద 14-అంగుళాల అల్లాయ్ వీల్స్, వెడల్పాటి టైర్లు రైడింగ్ చేసేటప్పుడు అద్భుతమైన స్థిరత్వాన్ని బెర్గ్మాన్ స్ట్రీట్ 125: ఇది చాలా సరసమైన 'మాక్సీ-స్టైల్' స్కూటర్. దీని ధర రూ. 1.02 లక్షల నుండి రూ. 1.13 లక్షల మధ్య (ఎక్స్-షోరూమ్) ఉంటుంది. దీని డిజైన్ యూరోపియన్ మాక్సీ స్కూటర్ల నుండి ప్రేరణ పొందింది. ఇందులో పెద్ద విండ్‌స్క్రీన్, వెడల్పాటి ముందు భాగం, సౌకర్యవంతమైన లెగ్‌రూమ్ ఉన్నాయి. ఆఫీస్ బ్యాగులు, ఇతర అవసరమైన వస్తువులను నిల్వ చేయడానికి సీటు కింద 24.6 లీటర్ల పెద్ద స్టోరేజ్ స్పేస్ ఉంటుంది. ఇది లీటర్‌కు 48 నుంచి 50 కిలోమీట్ల వరకు మైలేజీ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఇది మెరుగైన పనితీరును అందించే 124ఎఎ సింగిల్-సిలిండర్ ఇంజన్‌తో పనిచేస్తుంది. ఇది 8.58౹ాా పవర్, 10.2 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల నగర ట్రాఫిక్‌లో దీనిని నడపడం సులభం అవుతుంది. దీని ఉన్నత శ్రేణి మోడళ్లలో ఇప్పుడు 4.2-అంగుళాల కలర్ ఝీ డిస్‌ప్లే, బ్లూటూత్ టర్న్-బై-టర్న్ నావిగేషన్, కీలెస్ ఇగ్నిషన్ వంటి ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ఈ స్కూటర్ లీటరుకు సుమారు 55 నుండి 59 కిలోమీటర్ల మంచి మైలేజీని ఇస్తుంది. అందువల్ల ఇది రోజువారీ ఉపయోగం కోసం ఒక పొదుపైన ఎంపిక.

బెర్గ్మాన్ స్ట్రీట్ 125: ఇది చాలా సరసమైన 'మాక్సీ-స్టైల్' స్కూటర్. దీని ధర రూ. 1.02 లక్షల నుండి రూ. 1.13 లక్షల మధ్య (ఎక్స్-షోరూమ్) ఉంటుంది. దీని డిజైన్ యూరోపియన్ మాక్సీ స్కూటర్ల నుండి ప్రేరణ పొందింది. ఇందులో పెద్ద విండ్‌స్క్రీన్, వెడల్పాటి ముందు భాగం, సౌకర్యవంతమైన లెగ్‌రూమ్ ఉన్నాయి. ఆఫీస్ బ్యాగులు, ఇతర అవసరమైన వస్తువులను నిల్వ చేయడానికి సీటు కింద 24.6 లీటర్ల పెద్ద స్టోరేజ్ స్పేస్ ఉంటుంది. ఇది లీటర్‌కు 48 నుంచి 50 కిలోమీట్ల వరకు మైలేజీ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఇది మెరుగైన పనితీరును అందించే 124ఎఎ సింగిల్-సిలిండర్ ఇంజన్‌తో పనిచేస్తుంది. ఇది 8.58౹ాా పవర్, 10.2 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల నగర ట్రాఫిక్‌లో దీనిని నడపడం సులభం అవుతుంది. దీని ఉన్నత శ్రేణి మోడళ్లలో ఇప్పుడు 4.2-అంగుళాల కలర్ ఝీ డిస్‌ప్లే, బ్లూటూత్ టర్న్-బై-టర్న్ నావిగేషన్, కీలెస్ ఇగ్నిషన్ వంటి ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ఈ స్కూటర్ లీటరుకు సుమారు 55 నుండి 59 కిలోమీటర్ల మంచి మైలేజీని ఇస్తుంది. అందువల్ల ఇది రోజువారీ ఉపయోగం కోసం ఒక పొదుపైన ఎంపిక.

## బంగారం ధరలు మరోసారి ఢమాల్..



బంగారం కొనుగోలు చేసేవారికి భారీ ఊరట. గోల్డ్ రేట్లు స్వల్పంగా పడిపోయాయి. ఇరాన్-అమెరికా శాంతి ఒప్పందంపై సంతకాలు చేశాక గోల్డ్ రేట్లు డౌన్ అవుతున్నాయి. గత వారంలో భారీగా కుప్పకూలగా.. ఈ వారం ప్రారంభంలో కూడా కుప్పకూలాయి. సోమవారం పసిడి ధరలు స్వల్పంగా పతనమయ్యాయి. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచుతున్నట్లు ప్రకటించడంతో బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. పెళ్లిళ్ల సీజన్ మొదలైన క్రమంలో ధరలు తగ్గడంతో కొనుగోలుదారులు ఎగిరి గంతేస్తున్నారు. సోమవారం దేశంలోని వివిధ ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి చూద్దాం.బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..?

-దేశీయ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,070 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,33,890 దగ్గర ట్రేడవుతోంది.

-హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,070గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,33,890గా ఉంది.

-చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,48,360 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు ర.1,35,990గా ఉంది.

-బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,070గా ఉండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,33,890 వద్ద ట్రేడవుతోంది.

-దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,220 వద్ద కొనాగుతోండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,34,040 వద్ద ట్రేడవుతోంది

-ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,070 వద్ద ట్రేడవుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,33,890గా ఉంది.

సిల్వర్ రేట్లు ఎలా..?

-ముంబైలో కేజీ సిల్వర్ ధర రూ.2,49,900 వద్ద కొనసాగుతోంది

-హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ.2,54,900గా ఉంది

-చెన్నైలో కేజీ సిల్వర్ ధర రూ.2,54,900 వద్ద ట్రేడవుతోంది

-బెంగళూరులో కేజీ వెండి ధర రూ.2,49,900 వద్ద కొనసాగుతోంది.

## సచిన్ రికార్డ్ బ్రేక్ చరిత్ర సృష్టించిన హిట్‌మ్యాన్.



ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న రెండో వన్డేలో టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సరికొత్త రికార్డు నెలకొల్పాడు. లిస్ట్-ఎ ( క్రికెట్‌లో 14,000 పరుగుల మైలురాయిని దాటి.. ఈ ఘనత సాధించిన ఐదో భారతీయ బ్యాటర్‌గా చరిత్ర పుటల్లోకెక్కాడు. లక్నో వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తన ట్రేడ్‌మార్క్ సిక్సర్‌తో రోహిత్ ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకోవడం విశేషం.లక్నోలోని ఏకానా ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఁఖుఁఱబబఎ) వేదికగా బుధవారం ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న రెండో వన్డే మ్యాచ్‌లో రోహిత్ శర్మ మరో సంచలన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తిరుగులేని ఓపెనర్‌గా గుర్తింపు తెచ్చుకున్న రోహిత్.. వన్డే, డొమెస్టిక్ వన్డేలతో కూడిన 'లిస్ట్-ఎ' క్రికెట్‌లో ఏకంగా 14 వేల పరుగుల మైలురాయిని అధిగమించాడు. ఈ అద్భుతమైన ఫీట్ సాధించిన ఐదో ఇండియన్ బ్యాటర్‌గా రోహిత్ రికార్డు సృష్టించాడు.ట్రేడ్‌మార్క్ సిక్సర్‌తో హిట్‌మ్యాన్ మార్క్ రికార్డు..ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ తనదైన శైలిలో సిక్సర్ బాది 14,000 పరుగుల క్లబ్‌లోకి అడుగుపెట్టాడు. ఇన్నింగ్స్ 4వ ఓవర్ మూడో బంతికి ఆఫ్ఘన్ బౌలర్ మహ్మద్ సలీమ్ సఫీ వేసిన 141.3 కిలోమీటర్ల వేగంతో కూడిన షార్ట్ పిచ్ డెలివరీని రోహిత్ అంతే వేగంగా అంచనా వేశాడు. తన ఫేవరెట్ 'పుల్ షాట్' ౹ాబశ్రీశ్రీ ాష్ట్రశ్రీ) తో మిడ్-వికెట్ మీదుగా బంతిని బౌండరీ అవతలికి తరలించాడు. ఈ సిక్సర్‌తో స్టేడియం మొత్తం మారుమోగిపోగా, రోహిత్ కెరీర్‌లో మరో సువర్ణ అధ్యాయం లిఖించబడింది.సచిన్ రికార్డు బద్దలు.. కోహ్లీ తర్వాత రోహితే..!

లిస్ట్-ఎ క్రికెట్‌లో అత్యంత వేగంగా 14 వేల పరుగులు పూర్తి చేసిన రెండో భారతీయ బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. కేవలం 345 ఇన్నింగ్స్‌ల్లోనే రోహిత్ ఈ ఘనత సాధించగా.. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ (348 ఇన్నింగ్స్‌లు) రికార్డును ఆయన బద్దలు కొట్టాడు. ఈ జాబితాలో రన్ మెషీన్ విరాట్ కోహ్లీ 290 అగ్రస్థానంలో ఉన్నాడు.సచిన్ టెండూల్కర్: 21,999 పరుగుల

మ్యాచ్ విశేషాలు.. పవర్‌ప్లేలో భారత్ హవా.. ఈ మ్యాచ్ కోసం భారత జట్టు మూడు మార్పులతో బరిలోకి దిగింది. యువ ఫాస్ట్ బౌలర్ ప్రిన్స్ యాదవ్ ఈ మ్యాచ్‌తో వన్డే అరంగేట్రం (ఐవఎబ్) చేయగా.. కుల్దీప్ యాదవ్, యశస్వి జైస్వాల్ తిరిగి ప్లేయింగ్ ఎలెవెన్‌లోకి వచ్చారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను అవుట్ చేయడం ద్వారా ఆఫ్ఘన్ బౌలర్ మహ్మద్ సలీమ్ సఫీ తన కెరీర్‌లో మెయిడెన్ వన్డే వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో నంగ్యాలియా ఖరోటే అద్భుతమైన క్యాచ్‌తో జైస్వాల్‌ను పెవిలియన్ పంపాడు.అయినప్పటికీ, టీమిండియాపై ఆ ఒత్తిడి ఎంతోసేపు నిలవలేదు. జైస్వాల్ అవుట్ అయిన తర్వాత రోహిత్ శర్మ వన్డౌన్ బ్యాటర్ కెప్టెన్ శుభ్మన్ గిల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. ఆఫ్ఘన్ బౌలర్లపై ఎదురుదాడికి దిగుతూ కేవలం 48 బంతుల్లోనే అజేయంగా 71 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. దీంతో పవర్‌ప్లే ముగిసే సమయానికి భారత్ 1 వికెట్ నష్టానికి 80 పరుగులు చేసి మ్యాచ్‌పై పట్టు సాధించింది. అయితే, హాఫ్ సెంచరీకి 2 పరుగులు దూరంలో రోహిత్ శర్మ పెవిలియన్ చేరాడు. 39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 48 పరుగులు చేసిన రోహిత్..

## ఒక్కో సిలిండర్‌పై డెలివరీ బాయ్‌కు కమిషన్ ఎంతో తెలుసా



ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ మీరు ఆన్‌లైన్‌లో బుక్ చేయగానే.. డెలివరీ బాయ్ మీ ఇంటికి డోర్ డెలివరీ చేస్తాడు. డెలివరీ బాయ్‌కు మీరు టిప్ రూపంలో ఎంతోకొంత ఇస్తూ ఉంటారు. రూల్స్ ప్రకారం డెలివరీ బాయ్‌కు అదనంగా ఎటువంటి రుసుం ఇవ్వాల్సిన పని లేదు. మీరు చెల్లించే బిల్లులోనే డెలివరీ ఛార్జీలు కలిపి ఉంటాయి. అయినా డెలివరీ బాయ్ డిమాండ్ చేయడంతో చాలామంది అదనంగా ఇస్తూ ఉంటారు. అయితే మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? డెలివరీ బాయ్‌కు జీతం ఎంత ఉంటుంది..? ఒక్కో గ్యాస్ డెలివరీ చేసినందుకు ఎంత కమిషన్ వస్తుంది? ఒక్కో సిలిండర్‌పై గ్యాస్ ఏజెన్సీకి ఎంత కమిషన్ వస్తుంది..? అనే విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.డెలివరీ బాయ్‌కు కమిషన్ ఎంత..?గ్యాస్ సిలిండర్ ఇంటింటికి డెలివరీ చేసే కార్మికులకు ప్రాథమిక జీతంతో పాటు ప్రతి సిలిండర్ డెలివరీపై కమీషన్ వస్తుంది. ఇక గ్యాస్ ఏజెన్సీలు కూడా అమ్మిన ప్రతి సిలిండర్‌పై స్థిరమైన కమీషన్ ఉంటుంది. డెలివరీ కార్మికులకు ఒక్కో సిలిండర్ డెలివరీపై సుమారు రూ.20 నుండి రూ.30 వరకు కమీషన్ ఉంటుంది. ఎక్కువ సిలిండర్లు డెలివరీ చేస్తే కమిషన్ కూడా పెరుగుతుంది. డెలివరీ చేసేవారికి గ్యాస్ ఏజెన్సీ నుండి నెలకు రూ.5 వేల నుండి రూ. 10 వేల వరకు జీతం ఉంటుంది. ఇక ప్రతీ సిలిండర్ డెలివరీపై వచ్చే సంపాదన చూస్తే.. నెలవారీ ఆదాయం సాధారణంగా రూ.15 వేల నుండి రూ.25 వేల మధ్య ఉంటుంది. రోజుకు సగటున సుమారు 25 నుండి 40 సిలిండర్లను డెలివరీ చేస్తారు. దీంతో రోజువారీ సంపాదన రూ.700 నుండి రూ.వెయ్యి వరకు ఉంటుంది.గ్యాస్ ఏజెన్సీలకు కమిషన్ ఎంత..?గ్యాస్ ఏజెన్సీలు లేదా పంపిణీదారులు విక్రయించే ప్రతి ప్రామాణిక 14.2-కేజీల గృహ వినియోగ ఎల్‌పిజి సిలిండర్‌పై సుమారు రూ.73.8 కమీషన్ వస్తుంది. ఈ మొత్తాన్ని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఏజెన్సీకి నిర్ణయిస్తాయి. ఈ కమిషన్ వినియోగదారులు చెల్లించే ధరలో చేర్చబడుతుంది. 5 కేజీల గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్‌పై గ్యాస్ ఏజెన్సీలు సుమారుగా రూ.36.54 సంపాదిస్తాయి. 14.2 కేజీల ఎల్పీజీ సిలిండర్‌పై వారికి లభించే కమీషన్‌లో దాదాపు సగంగా చెప్పవచ్చు. ఇలా గ్యాస్ డెలివరీ బాయ్, గ్యాస్ ఏజెన్సీలకు ప్రతీ సిలిండర్ డెలివరీపై కమిషన్ ఉంటుంది. వినియోగదారుడికి సిలిండర్ ధరలు వీటిని బట్టి నిర్ణయిస్తారు. గ్యాస్ సిలిండర్ల ధరలు పెరిగితే ఏజెన్సీలకు వచ్చే కమిషన్ కూడా పెరుగుతుంది. అయితే ఈ నిబంధనల గురించి చాలామందికి తెలియదు.

## ఆ హీరోతో నటించాలంటే చాలా భయమేసింది



టాలీవుడ్ హీరోయిన్ నభా నటేష్ ఇప్పుడు చాలా బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె నాగబంధం అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్, రాబోయే ప్రాజెక్టులు, వివిధ సహనటులతో కలిసి పనిచేసిన అనుభవాలపై ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ప్రధానంగా, కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ తో తన తొలి సినిమా షూటింగ్ అనుభవం గురించి ఆమె మాట్లాడారు.ప్రస్తుతం నాభా నటేష్ నాగబంధం అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ కథ తనని ఎంతగానో ఆకట్టుకుందని, పాత జానపద కథలను, ఫెయిరీ టేల్స్ ను గుర్తుచేస్తుందని ఆమె తెలిపారు. గతంలో ఏ చిత్రంలోనూ అన్వేషించని కొన్ని అంశాలను నాగబంధం ద్వారా చూపించనున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ చిత్రంతో పాటు స్వయంభు అనే మరో ఫాంటసీ చిత్రంలో కూడా ఆమె నటిస్తున్నారు. నాగబంధం కన్నా ముందే స్వయంభుకు సంతకం చేశానని, మైథలాజికల్ లేదా పీరియాడిక్ స్పేస్ లో తనకు అదే తొలి అనుభవమని నాభా నటేష్ వివరించారు. ప్రస్తుతం నాభా నటేష్ నాగబంధం అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ కథ తనని ఎంతగానో ఆకట్టుకుందని, పాత జానపద కథలను, ఫెయిరీ టేల్స్ ను గుర్తుచేస్తుందని ఆమె తెలిపారు. గతంలో ఏ చిత్రంలోనూ అన్వేషించని కొన్ని అంశాలను నాగబంధం ద్వారా చూపించనున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ చిత్రంతో పాటు స్వయంభు అనే మరో ఫాంటసీ చిత్రంలో కూడా ఆమె నటిస్తున్నారు. నాగబంధం కన్నా ముందే స్వయంభుకు సంతకం చేశానని, మైథలాజికల్ లేదా పీరియాడిక్ స్పేస్ లో తనకు అదే తొలి అనుభవమని నాభా నటేష్ వివరించారు.స్వయంభు సెట్స్ లోకి అడుగుపెట్టినప్పుడు, కాస్ట్యూమ్స్ ధరించినప్పుడు టైమ్ ట్రావెల్ చేసిన భావన కలిగిందని, ఆ వాతావరణం చాలా అందంగా ఉందని ఆమె అన్నారు. స్వయంభులో తన పాత్ర పార్వతితో పోలిస్తే చాలా భిన్నంగా, శక్తివంతంగా ఉంటుందని తెలిపారు.

## డైరెక్టర్ లవర్ చెప్పిందని నా సీన్స్ తగ్గించేశారు.



పూనమ్ కౌర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చేసింది కొన్ని సినిమాలే అయినా తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటుంది పూనమ్ కౌర్. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో చేసిన కొన్ని కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. తన సినీ జీవితానికి సంబంధించిన అనేక తెలియని కోణాలను, వ్యక్తిగత ఆకాంక్షలను పంచుకుంది పూనమ్ కౌర్. నటన రంగంలోకి అనుకోకుండా వచ్చినట్లు తెలిపిన పూనమ్, తన అసలు లక్ష్యాలు, బాలీవుడ్‌లో ఎదురైన చేదు అనుభవాలు, ప్రముఖులతో సమావేశాలు, ఒక సినిమా గురువుతో జరిగిన విచిత్ర సంభాషణ గురించి పంచుకుంది. పూనమ్ కౌర్ మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే సినిమాలపై పెద్దగా ఆసక్తి చూపలేదని తెలిపింది. తన తల్లి పడిన కష్టాలను చూసి, కపిల్ సిబల్ లేదా రామ్ జేఠ్ మలానీ వంటి ప్రభావవంతమైన లాయర్‌గా మారాలని కలలు కన్నానని ఆమె తెలిపింది.ఒకానొక సందర్భంలో తాను నివసిస్తున్న భవనం తన తండ్రిది అని, ఆయన మరణానంతరం తన తల్లి ఆస్తి కోసం ఏడేళ్లపాటు పోరాడారని గుర్తుచేసుకుంది. లాయర్ కావడానికి ఎన్ఐఎఫ్‌టీ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ), నాల్సార్ (నేషనల్ అకాడమీ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్) ప్రవేశ పరీక్షలు రాశానని, నాల్సార్‌లో అవకాశం వస్తే సినిమా వైపు వచ్చేదాన్ని కాదని ఆమె స్పష్టం చేశారు. నటనను తాను కేవలం "పార్ట్-టైమ్ జాబ్" లాగానే చూశానని చెప్పుకొచ్చింది. అలాగే పూనమ్ కౌర్ బాలీవుడ్‌లో తన మొదటి సినిమా అనుభవాన్ని పంచుకుంది. ఒక పెద్ద ఖాన్ బంధువు తీస్తున్న సినిమాలో హీరోయిన్‌గా అవకాశం వచ్చింది.అయితే, షూటింగ్ సమయంలో తనకు జరిగిన అవమానాలను ఆమె చెప్పుకొచ్చింది. కావాలనే తన సన్నివేశాలను తగ్గించడం, తన మేకప్‌ను మార్చడం, ఒక ప్రత్యేక నటి (దర్శకుడి ప్రియురాలు)కి అనుకూలంగా వ్యవహరించడం వంటివి జరిగాయని ఆమె తెలిపింది. పది రోజుల షూటింగ్ ఆగిపోయిన తర్వాత, దర్శకుడి తీరును నిరసిస్తూ ఆమె ఆ సినిమా నుంచి బయటకు వచ్చేశా.. ఆ సినిమా వివేక్ అగ్నిహోత్రికి చెందినదని ఆమె తెలిపింది. ఆ సమయంలో




## పెళ్లిపై తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా చెప్పిన నందిని రెడ్డి..

తెలుగు సినీ దర్శకురాలు నందిని రెడ్డి ఓ ఇంటర్వ్యూలో తన సినీ కెరీర్, వ్యక్తిగత జీవితంపై అనేక ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన మొదటి సినిమా అలా మొదలైంది స్క్రిప్ట్ చెప్పే సమయం నుంచి విడుదలకు దాదాపు ఆరేళ్ల సమయం పట్టిందని, ఈ కాలం తన జీవితంలో అత్యంత కష్టమైన దశ అని ఆమె పేర్కొన్నారు. తన స్నేహితులు డాక్టర్లుగా స్థిరపడి, ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న సమయంలో తాను మాత్రం సినిమా కోసం పోరాడాల్సి వచ్చిందని, అప్పుడప్పుడు తాను తప్పు చేశానా అని కూడా అనిపించేదని నందిని రెడ్డి గుర్తుచేసుకున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడినప్పుడు, స్నేహితులు బిల్లులు కట్టేవారని, తాను పాకెట్ మనీ కోసం వరల్డ్ స్పేస్ కంపెనీలో రేడియో జాకీగా పనిచేసినట్లు తెలిపారు. అప్పుడు నెలకు 20,000 రూపాయలు వచ్చేదని, వాటితో తన టూ-వీలర్ పెట్రోల్ ఖర్చులు పోగా, కొంత మిగిలేదని వివరించారు. అలా మొదలైంది సినిమా కోసం మొదట 5 లక్షల రూపాయలు రెమ్యునరేషన్‌గా ఇచ్చారని, తరువాత తమిళ రైట్స్ అమ్ముడయ్యాక 20 లక్షలు అదనంగా లభించాయని ఆమె చెప్పారు. ఈ డబ్బుతో తన తల్లి పదేళ్ల పాత అప్పును తీర్చినట్లు నందిని రెడ్డి తెలిపారు. అప్పట్లో రౌడీ షీటర్లు ఇంటికి వచ్చి బెదిరించేవారని, సినిమా రిలీజ్ అయిన తర్వాత డబ్బు ఇస్తానని నమ్మకంగా చెప్పి వారిని పంపించేసి, సినిమా హిట్ అయ్యాక నిర్మాత దాము గారి నుంచి డబ్బు తీసుకొని అప్పు తీర్చినట్లు వివరించారు.

## ఈ సినిమా చివరి 20 నిమిషాలు నాకు మళ్లీ మళ్లీ చూడాలని పిస్తుంటుంది



సూపర్ హీరో తేజ సజ్జ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ హనుమాన్. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పై కె.నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా 2024లో విడుదలై రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ తో పాన్ ఇండియా ఘన విజయాన్ని సాధించింది. ఈ చిత్రాన్ని జూన్ 25న 3ఐలో గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ 3ఐ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హనుమాన్ 3ఐ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ.. మా నిర్మాతలు నిరంజన్ రెడ్డి గారు, చైతన్య రెడ్డి గారు చాలా ప్యాషనేట్‌గా తెలుగు ప్రేక్షకులకు కొత్త టెక్నాలజీతో మంచి సినిమా చూపించాలని భావించి హనుమాన్ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పుడు హనుమాన్ 3ఐ రూపంలో వస్తోంది. దయచేసి మీరందరూ జూన్ 25న థియేటర్లకు వచ్చి సినిమా చూడండి. ఈ సినిమాలో చివరి 20 నిమిషాలు నాకు మళ్లీ మళ్లీ చూడాలనిపిస్తుంటుంది. హనుమంతుడు నా బెస్ట్ ఫ్రెండ్. ఆయనను మళ్లీ ప్రత్యక్షంగా చూసిన ఫీలింగ్ ఈ సినిమా ఇస్తుంది. అందరూ కలిసి జూన్ 25న థియేటర్లకు రండి. ఈ సినిమాకు పనిచేసిన ప్రశాంత్ వర్మ గారు, తేజ , అందరికీ ఆల్ ది బెస్ట్. ఈ సినిమాను కుటుంబ సమేతంగా చూడొచ్చు. టీమ్ మొత్తానికి నా శుభాకాంక్షలు అని అన్నారు.సూపర్ హీరో తేజ సజ్జ మాట్లాడుతూ.. నేను కూడా మీతో పాటు ఇప్పుడే మొదటిసారి ఈ 3ఐ ట్రైలర్‌ను చూశాను. నిరంజన్ గారు, చైతన్య గారు ఎంతో కష్టపడి దీనిని సిద్ధం చేశారు. ఇప్పటివరకు వారు పడిన శ్రమ ఎంత గొప్పదో ఇప్పుడు అర్థమైంది. 3ఐ చాలా అద్భుతంగా వచ్చింది. ఇది అందరినీ ఎంతగానో అలరిస్తుందని ఆశిస్తున్నాను. నేనూ మీలాగే మళ్లీ థియేటర్లలో ఈ సినిమాను 3ఐలో చూడటానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఈ టీమ్‌ను మళ్లీ కలవడం ఒక రీయూనియన్‌లా అనిపించింది. ఎంతో పుణ్యం చేసుకుంటే గానీ ఇలాంటి సినిమా దొరకదు. అలాంటి సినిమాలో నటించే అవకాశం రావడం, ప్రేక్షకుల ప్రేమాభిమానాలు పొందడం నా అదృష్టం. సాయి దుర్గ తేజ్ గారు, నిరంజన్ గారి కాంబినేషన్‌లో వస్తున్న సంబరాల ఏటిగట్టు చిత్రానికి ఆల్ ది బెస్ట్. ఆ సినిమాపై ఇప్పటికే మంచి క్రేజ్ ఉంది. జూన్ 25న హనుమాన్ 3ఐ విడుదలవుతోంది. అందరూ తప్పకుండా థియేటర్లలో చూసి ఎంజాయ్ చేయండి.



## నాకు చాలాఇష్టమైన హీరోయిన్ ఆమె

ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. శకుని పాత్రను "అనుకూల శత్రువు"గా వివరిస్తూ, అతనిలోని సంక్లిష్టతను తెలియజేశారు. కౌరవులతో ఉంటూనే వారి నాశనాన్ని కోరుకున్న శకుని, తన సోదరుల మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని దృఢంగా నిశ్చయించుకున్నాడని అన్నారు. తన తండ్రి వెన్నుముకతో పాచికలు తయారుచేసి, వాటితో కౌరవ సంహారాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ పాత్రలో ఉన్న కఠినత్వం, ఆవేశం, అంతర్గత సంఘర్షణ దానిని ఒక చిరస్మరణీయ మైన పాత్రగా నిలుపుతుందని వివరించారు. సినీ రంగంలో శకుని పాత్రధారణ గురించి మాట్లాడుతూ, ముదిగొండ లింగమూర్తి ,చిలకలపూడి సీతారామాంజనేయులు (జూ=) మధ్య జరిగిన ఒక ఆసక్తికరమైన సంఘటనను ఉదహరించారు. ఖం రెడ్డి శకుని పాత్ర కోసం తొలుత ముదిగొండ లింగమూర్తి పేరును సూచించినప్పటికీ, చివరికి జూ= ని ఎంచుకున్నారు. జూ= లో "కొంచెం ఎంటర్టైన్మెంట్" కూడా ఉందని, అది శకుని పాత్రకు మరింత మెరుగులు దిద్దుతుందని కెవీ రెడ్డి అభిప్రాయపడినట్లు తెలిపారు. ఇది అప్పటి దర్శకుల వృత్తి నైపుణ్యం, వారి దూరదృష్టిని తెలియజేస్తుంది. ముదిగొండ లింగమూర్తి త్యాగయ్య, వేమన, పోతన, మహామంత్రి తిమ్మరుసు వంటి ఎన్నో గొప్ప పాత్రలను పోషించిన మహానటుడని, కెవీ రెడ్డికి రైట్ హ్యాండ్ అని కూడా ఈ సందర్భంలో ప్రస్తావించారు.అలాగే తనకు ఇష్టమైన హీరోయిన్ అలనాటి దిగ్గజ నటి రేఖ అని అన్నారు. ఆమె పట్ల ఉన్న విశేష ఆరాధనను, గౌరవాన్ని వెల్లడించారు. ఆమెను ఒక "గొప్ప తత్వవేత్త"గా వర్ణిస్తూ, ఆమె జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని లోతుగా విశ్లేషించారు. రేఖపై రాసిన కవితను పఠిస్తూ, ఆమె కళ్ళు "కామసూత్ర కాసారం" , "కరుణారస సాగరం" అని వర్ణించారు. ఆమె గుండెల్లో "కుతకుతలాడుతున్న లావా" ఉందని, చీకటిని పాయలుగా దువ్వి వేసినట్టున్న ఆమె "కృష్ణవేణి వంటి జడ"ను, దాని చివర వేలాడే "ప్రేక్షక హృదయాలు లాంటి జడగంటలు" గురించి వివరించారు. ఆమె చూపు మార్మికంగా, నవ్వు నర్మగర్భంగా, మాట తాత్వికంగా, మనిషి సామాన్యంగా ఉంటుందని తెలిపారు.రేఖ జీవితంలో ఎదుర్కొన్న బాధలు, ఆమెలోని తత్వజ్ఞానం ఆమె లోతుగా విశ్లేషించారు. రేఖపై రాసిన కవితను పఠిస్తూ, ఆమె కళ్ళు "కామసూత్ర కాసారం" , "కరుణారస సాగరం" అని వర్ణించారు. ఆమె గుండెల్లో ఇంటర్వ్యూలలో ప్రస్ఫుటంగా కనిపిస్తాయని, సత్యాన్ని భరించలేని ప్రపంచం కవిత్వాన్ని ఆస్వాదిస్తుందని, అబద్ధం కాబట్టి అని తెలిపారు.. భారత చలనచిత్ర వధూటి నుదుట నల్లని నామం రేఖ అని పేర్కొంటూ, ఆమె అనామిక ప్రేమికుల్లో తాను ఒకడినని స్పష్టం చేశారు.

## ఆ స్టార్ హీరోయిన్ ఈ సీరియల్ నటి వదినా..



బుల్లితెరపై సీరియల్స్ ద్వారా తనదైన ముద్ర వేసిన నటి సుజిత. తెలుగు, తమిళం భాషలలో పలు సీరియల్స్ చేసిన ఆమె.. వదినమ్మగా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. ఇందులో తన సహజ నటనతో కట్టిపడేసింది. నిజానికి సుజిత.. చైల్డ్ ఆర్టిస్టుగా సినిమాల్లోకి అడుగుపెట్టింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన పసివాడి ప్రాణం సినిమాలో బాలనటిగా కనిపించింది. ఆ తర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించింది. చిరంజీవి నటించిన జై చిరంజీవా మూవీలో చిరు చెల్లిగా కనిపించింది. ప్రస్తుతం తమిళంలో పలు సీరియల్స్ చేస్తూ బిజీగా ఉంది. కానీ ఇప్పుడు సుజిత బ్యాగ్రౌండ్ గురించి సోషల్ మీడియాలో తెగ చర్చ నడుస్తుంది. ఆమె అన్న ఇండస్ట్రీలో ఫేమస్ డైరెక్టర్ అని మీకు తెలుసా.. ?.. అవును.. సుజిత అన్న పేరు సూర్య కిరణ్. ఇటీవలే సూర్య కిరణ్ అనారోగ్య సమస్యలతో మరణించారు.

దర్శకుడు సూర్య కిరణ్ భార్య ఒకప్పటి హీరోయిన్ కళ్యాణి. వీరిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కానీ కొన్నేళ్లకే ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకున్నారు. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సుజిత మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే తన అన్నా, వదిన విడిపోయారని తెలిపింది సుజిత. విడాకుల తర్వాత కళ్యాణి సినిమాలకు, సోషల్ మీడియాకు దూరంగా ఒంటరిగా ఉంటున్నారు. కానీ ఒకప్పుడు తెలుగులో ఆమె ఫేమస్ హీరోయిన్. 2000వ దశకంలో హోమ్లీ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. రాజశేఖర్ నటించిన శేషు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది.ఆ తర్వాత రవితేజ సరసన ఔను వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు, కబడ్డీ కబడ్డీ, వసంతం, దొంగోడు, లేత మనసులు వంటి ఎన్నో హిట్ చిత్రాల్లో నటించారు. గ్లామర్ షోకు దూరంగా ఉంటూనే.. హోమ్లీ లుక్ లో, తన నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది కళ్యాణి. ప్రస్తుతం ఆమె సినిమాలకు దూరంగా ఉంటున్నారు. కళ్యాణి దర్శకురాలిగా, నిర్మాతగా కొనసాగుతున్నారు.